Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 306 విశాఖపట్నం, 25 సెప్టెంబరు 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## రియల్‌టైమ్ గవర్నెన్స్.. పౌర సేవలపై ప్రత్యేక ప్రాజెక్ట్



అమరావతి: రియల్‌టైమ్‌లో సమస్యలపై ప్రభుత్వం స్పందించే విధానం అందుబాటులోకి వస్తే ప్రజలకు సత్వర సాయం అందుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్(ఆర్టీజీ) ద్వారా పౌర సేవలు, ప్రభుత్వ కార్యక్రమాలపై 100 రోజుల్లో ప్రత్యేక ప్రాజెక్ట్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో ఉన్న సెంటర్‌ను సీఎం చంద్రబాబు సందర్శించారు. అనంతరం ఆర్టీజీ సెంటర్ లోనే సీఎస్, డీజీపీ సహా ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.

పౌరసేవలను సులభతరం చేయడం, పాలనలో వేగం పెంచడంపై సమావేశంలో చర్చించారు. ప్రజలకు సంబంధించిన మాస్టర్ డేటాను అన్ని శాఖలు యాక్సెస్ చేసుకొని సత్వర సేవలను అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆధార్, వ్యాక్సినేషన్ డేటా, స్కూల్ అడ్మిషన్, రేషన్ కార్డుల్లో పేర్ల నమోదు, మ్యారేజ్ సర్టిఫికెట్, ఇతర సర్టిఫికెట్లకు సంబంధించి కార్యక్రమాలు ప్రజలకు ఆటోమెటిక్‌గా అందే అంశంపై చర్చించారు. పారిశుద్ధ్యం, ట్రాఫిక్, ప్రమాదాలు, నేరాలు, రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, పంట కాలువల నిర్వహణ, అగ్రికల్చర్, వరదలు, భారీ వర్షాలు, విపత్తులు, డిజాస్టర్

(మిగతా 2లో)

### ఎందరో దేశాధినేతలు.. మరెందరో సీఈవోలతో భేటీ

## ప్రధాని మోదీ అమెరికా టూర్ విజయవంతం

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మూడు రోజుల అమెరికా పర్యటన విజయవంతంగా ముగిసింది, మోదీ యూఎస్ పర్యటనలో క్వాడ్ సమ్మిట్‌లో పాల్గొనడం, యుఎన్ జనరల్ అసెంబ్లీలో 'సమ్మిట్ ఫర్ ది ఫ్యూచర్' కార్యక్రమంలో ప్రసంగించడంతోపాటు అనేక మంది ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. అమెరికా పర్యటనలో చివరి రోజు బిజీబిజీగా గడిపారు ప్రధాని మోదీ.. అమెరికా టెక్ కంపెనీలు భారత్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

ప్రధాని మోదీ తన అద్భుతమైన పర్యటన ముగించుకుని న్యూఢిల్లీకి తిరిగి వస్తున్నారని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. అమెరికా పర్యటనలో ప్రధాని మోదీ ఎజెండా అనేక ముఖ్యమైన కార్యక్రమాలతో నిండిపోయింది. మొదటి రోజు, ఆస్ట్రేలియన్ ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్, జపాన్ ప్రధాన మంత్రి ఫుమియో కిషిడాతో జో



బిడెన్ స్వస్థలమైన విల్మింగ్టన్, డెలావేర్‌లో సమావేశమయ్యారు. అక్కడ నలుగురు నాయకులు క్వాడ్ సమ్మిట్‌కు హాజరయ్యారు. సమావేశం సందర్భంగా, జనరల్ అటామిక్స్ తయారు చేస్తున్న 31 MQ-9B సాయుధ డ్రోన్ల కొనుగోలుపై బిడెన్, మోదీ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. అంతేకాకుండా, రక్షణ హార్డ్‌వేర్ సరఫరాను పెంచడం గురించి కూడా ఇరువురు నేతలు చర్చలు జరిపారు. కాగా, అమెరికాకు స్మగ్లింగ్ చేసిన 297 పురాతన వస్తువులను బిడెన్ ప్రధాని మోదీకి తిరిగి ఇచ్చారు.

క్వాడ్ సమ్మిట్ సందర్భంగా ఆస్ట్రేలియా, జపాన్ నాయకులతో మోదీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. పరస్పర ప్రయోజనం కోసం సహకారాన్ని మరింతగా పెంచుకోవాలని నిర్ణయించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును ప్రోత్సహించే లక్ష్యంతో చర్చలు జరిగాయి. క్వాడ్ సమ్మిట్‌లో, సహకారం, అనుసంధానం ద్వారా అభివృద్ధికి భారతదేశం నిబద్ధతను మోదీ నొక్కిచెప్పారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో క్యాన్సర్‌తో పోరాడటానికి క్వాడ్ క్యాన్సర్ మూన్‌షాట్ చొరవను కూడా సమ్మిట్ ప్రకటించింది.

(మిగతా 2లో)

## శాంతియుత ప్రపంచ పౌరులను తీర్చిదిద్దడంలో భావోద్వేగవిద్య కీలకం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సంతోషకరమైన, శాంతియుత ప్రపంచ పౌరులను తీర్చిదిద్దడంలో భావోద్వేగ విద్య ముఖ్య భూమిక పోషిస్తుందని ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణ రావు అన్నారు. ఏయూ ఆర్కిటెక్చర్ విభాగం సమావేశ మందిరంలో 'పీస్ కమ్యూనికేషన్ త్రూ ఎమోషనల్ కోషియంట్' వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పౌరులను శాంతియుతంగా తీర్చిదిద్దడంలో భావోద్వేగ విద్య పాత్రను వివరించారు.

అమెరికాలోని ఈక్యూ4పీస్ సంస్థ వరల్డ్ డైరెక్టర్ ఆచార్య మాట్ పెరెల్‌స్టీన్ నేటి సంక్లిష్టమైన

(మిగతా 2లో)

## ఏపీ టెట్ 2024 పరీక్షల పూర్తి షెడ్యూల్

అమరావతి, సెప్టెంబర్ 24: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తగా అక్టోబర్ 3వ తేదీ నుంచి 21వ తేదీ వరకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2024) పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే హాల్ టికెట్లను కూడా విద్యాశాఖ విడుదల చేసింది. మొత్తం 19 రోజులపాటు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్న టెట్ పరీక్షకు సంబంధించిన షెడ్యూల్ తాజాగా



విడుదలైంది. అక్టోబరు 11, 12 తేదీలు మినహా 3 నుంచి 21 వరకు టెట్ నిర్వహించనున్నారు. రోజుకు రెండు విడతల చొప్పున ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. అలాగే టెట్ హాల్ టికెట్లలో ఏమైనా తప్పులు ఉంటే సరి చేసుకోవచ్చని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు తెలిపారు. సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను సమర్పించి పరీక్ష కేంద్రం దగ్గర నామినల్ రోల్స్ సరి

(మిగతా 2లో)

## ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



విజయవాడ, (విశాఖ సమాచారమ్): పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డు అపవిత్రం అయిన దరిమిలా ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

దుర్గ గుడిలో వెండి సింహాలు మాయమైన సందర్భంగా ఆ విషయాన్ని అప్పటి వైసీపీ నాయకులు అవహేళన చేస్తూ మాట్లాడారు. హిందూ ధర్మాన్ని పాటించే వారే దుర్గగుడి వెండి సింహాలు మాయమైనప్పుడు ఆ సింహాలతో మేడలు, మిద్దెలు కట్టుకుంటామా అంటూ మాట్లాడడం చాలా బాధ కలిగించింది.

వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి మతం పుచ్చుకున్నారో లేదో మాకు తెలియదు. హైందవ ధర్మాన్ని కాపాడుతామని బాధ్యతాయుతమైన పదవిలో ఉండి దానిని మరిచారు కాబట్టే మేం వారిని ప్రశ్నిస్తున్నాం.

జగన్ నియమించిన టిటిడి బోర్డులో తప్పు జరిగింది. ల్యాబ్ రిపోర్టులతో సహా విషయం బయటకు వచ్చినా... దబాయింపు చేయడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారింది. తప్పు జరిగినప్పుడు దానికి ప్రాయశ్చిత్తం చేసుకుంటామని మాట్లాడాలి. లేదా అప్పటి బోర్డులో ఉన్న అధికారులు, బోర్డు సభ్యులు ప్రమేయం మీద మాట్లాడాలి. అంతేగాని ఇష్టానుసారం మాట్లాడడం మంచిది కాదు. ఇలాంటి సమయంలో ప్రాయశ్చిత్తం లేదా మౌనం మేలు.

ఈ దేశంలో సెక్యులరిజం అనేది టూ వే గా ఉండాలి. సెక్యులరిజం కేవలం వన్ వే మాత్రం కాదు. ఇతర మతాల ఆచారాలకు, సంప్రదాయాలకు విఘాతం కలిగితే ఎలా స్పందిస్తున్నారో... హిందువుల మనోభావాలకు, ఆచారాలకు, సంప్రదాయాలకు, ధర్మాలకు విఘాతం కలిగినప్పుడు కూడా స్పందించాలి.

సాటి హిందువులను తోటి హిందువులు తూలనాడడం మానుకోవాలి. హిందువులంతా- సనాతన ధర్మానికి ఏ మాత్రం విఘాతం కలిగినా కలిసికట్టుగా ముందుకు రావాలి. భవిష్యత్తు తరాలకు సనాతన ధర్మాన్ని అందించాల్సిన బాధ్యత మనపై ఉంది.

లడ్డు అపవిత్రం అయిందని మేము మాట్లాడితే హైకోర్టు ఏజీపీగా పని చేసిన పొన్నవోలు సుధాకర్ రెడ్డి మదం ఎక్కినట్లు మాట్లాడుతున్నారు. పంది కొవ్వు చాలా ఎక్కువ ధర ఉంటుందని దాన్ని సాధారణ నెయ్యిలో ఎలా కలుపుతారు అంటూ పొన్నవోలు సుధాకర్ రెడ్డి చాలా అవహేళన చేసి మాట్లాడుతున్నారు. ఆయన కూడా హిందువే. హిందూ ధర్మం పాటించే ప్రజలు ఎంత పవిత్రంగా భావించే లడ్డుకి అపచారం జరిగితే సాటి హిందువుగా ఇలాంటి మాటలు మాట్లాడడం దారుణం. భక్తుల మనోభావాలను మరింత దెబ్బ కొట్టేలా ఈ మాటలు ఉన్నాయి.

సినీ నటుడు ప్రకాష్ రాజ్ నాకు మంచి మిత్రుడు. ఆయనపై ఎనలేని గౌరవం ఉంది. అయితే సనాతన ధర్మానికి, పవిత్రతకు

(మిగతా 2లో)

## కంచరపాలెం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

### ఇద్దరు యువకులు మృతి – ఒకరికి గాయాలు!



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మంగళవారం ఉదయం 6.15 గంటలకు కంచరపాలెం ఇందిరానగర్ ఎదురుగా జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందగా, ఒక యువకుడు తీవ్ర గాయాలు పాలయ్యాడు. ఊర్వశి జంక్షన్ వైపు నుండి తాటి చెట్ల పాలెం వైపు A.P40D.k.9061 నెంబర్ గల రేష్ బండిపై ముగ్గురు యువకులు అతివేగంతో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు అనుకుంటున్నారు. అయితే మృతి చెందిన యువకుల్లో ఒక యువకుడి గుండె భాగం బయటికి వచ్చేసింది. మరో యువకుడు తలపగిలి మృతి చెందాడు. ఒకే బండి పై అతివేగంతో వెళ్తున్న ముగ్గురు యువకుల్లో ఒక యువకుడు తీవ్ర గాయాల పాలై రోడ్డుపై పడి ఉండడంతో వెంటనే స్థానికులు అంబులెన్స్ కుఫోన్ చేయడంతో క్షణాల్లో అంబులెన్స్ చేరుకుని ఆ యువకుడికి ప్రథమ చికిత్స చేపట్టింది. ఇదిలా ఉండగా రేస్ బండిపై వస్తున్న యువకుల వాహనాన్ని ఏదైనా వాహనం ఢీ కొట్టిందా? లేదా యువకులే అతివేగంతో వచ్చి డివైడర్ను ఢీకొంటున్నారా? అన్నది ప్రశ్న అర్థం గా మిగిలింది. అంతేకాకుండా యువకులు మృతి చెంది ఉన్న స్థలానికి వీరు వాహనం సుమారు అర కిలోమీటర్ దూరంలో డివైడర్ను ఢీకొని పడి ఉంది. వాహనానికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఆ వాహనంపై వస్తున్న ఇద్దరు యువకులు లో ఇద్దరు మృతిచెందగా ఒక

(మిగతా 2లో)

## రక్తహీనతపై ప్రత్యేక దృష్టి సారించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలోని గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, ఆరేళ్లలోపు పిల్లల్లో రక్తహీనత లేకుండా ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. ఎప్పటికప్పుడు రక్తపరీక్షలు నిర్వహించి, రక్తహీనత లేకుండా తగిన చర్యలు చేపట్టాలని, తల్లిబిడ్డల ఆరోగ్యానికి ప్రాధాన్యతను ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం జరిగాయి. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు.

రాష్ట్రంలో పోషకాహార స్థితిపై దృష్టి సారించి, లోపాన్ని పరిష్కరించడానికి రాష్ట్రీయ పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ఈ నెల 1వ తేదీ నుంచి 30 వరకు నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. ప్రధానంగా రక్తహీనతపై అవగాహన కల్పిం చడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రక్త హీనతతో మహిళల్లో, గర్భిణీల్లో పుట్టిన బిడ్డల్లో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. అటువంటి పరిస్థితులు లేకుండా చూడాలని సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు.అలాగే వయసుకు తగిన విధంగా పిల్లల్లో బరువు, ఎత్తు, కొలతలు ఉండాలని, తగిన పోషకాహారాన్ని అందేలా చూడాలని



తెలిపారు. ప్రభుత్వం అందించిన పోషకాహారాన్ని గర్భిణీలు, తల్లులు తీసుకునేలా తగు జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. శిశువుకు ఆరు నెలల సమయంలో తల్లిపాలుతో పాటు పోషకాహారం అందించాలని, ఇందుకోసం ప్రభుత్వం బాలామృతం అందిస్తుందని కలెక్టర్ వివరించారు. బాలల సంరక్షణ, విద్యపై కూడా దృష్టి సారించాలని, మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. తల్లి పేరు మీద ఒక మొక్కను నాటడం అనేది మిమ్మల్ని పోషించిన వ్యక్తి పట్ల మీ ప్రేమ మరియు ప్రశంసలను చూపించడానికి ఒక అందమైన మార్గమని అన్నారు. కావున తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలని, ఇందుకు అటవీ, ఉద్యానవన శాఖల ద్వారా అవసరమైన మొక్కలను ఉచితంగా సరఫరా చేయిస్తామని తెలిపారు. ఇంటి వెనుక, ఖాళీ

(మిగతా 2లో)

## చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి : వంగలపూడి అనిత

కోటఉరట్ల, (విశాఖ సమాచారమ్): చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందనీ రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. కోటవురట్ల మండలం పీకే పల్లిలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం 100 రోజుల పండుగ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఆదివారం సెలవు వస్తే,ఒకరోజు ముందుగానే ఫించన్ ఇస్తున్నాం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసామని ఆమె అన్నారుఆరోగ్య శ్రీ సేవలకు పెద్దపీట వేస్తున్నాంగత ప్రభుత్వంలో సర్పంచ్‌లకు అధికారాలు లేవుగ్రామ పంచాయితీలకు పూర్వ వైభవం తీసుకువస్తున్నాం





అన్నారుఎన్ఆర్జిఎస్ నిధులతో కోటఉరట్ల మండలంలో డ్రైనేజ్ సమస్యను పరిష్కరిస్తాం.అర్హత కలిగిన వారికి మాత్రమే నూతన ఫించన్ లు ఇస్తాం నూతన ఫించన్ ల విషయంలో అధికారులు దృష్టి సారించాలి.గత ప్రభుత్వంలో ఉద్యోగులకు పూర్తిగా జీతం వచ్చిన దాఖలాలు లేవు.ఇప్పుడు ఉద్యోగులకు ఒకటో తేదికే జీతం వస్తుంది.హౌసింగ్ సంబందించి పెండింగ్ బిల్లులు ఇస్తున్నాం.వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని కూడా జగన్ కల్తీ చేసారు తిరుపతిలో కూడా జగన్ రెడ్డి వ్యాపారం చేసారు.పి.కే పల్లిలో సమస్యలన్ని పరిష్కరిస్తాం.ఫిర్యాదుల బాక్స్ ను ప్రారంభించిన మంత్రి అనితపాలెం పిస్తుంది,ఇది మంచి ప్రభుత్వం పోస్టర్లను ఆవిష్కరించిన హోం మంత్రి వంగలపూడి అనిత. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ , ఎస్పీ దీపిక తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల భద్రతకు పటిష్టమైన ప్రణాళికలు అమలు చేయాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పరిశ్రమల భద్రతకు పటిష్టమైన ప్రణాళికలు అమలు చేయాలని అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి చిన్ని కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జెఎన్. ఫార్మా సిటీ లోని ఏంఏఎస్ఆర్ఏం సమావేశ మందిరంలో లోకల్ క్రైసిస్ గ్రూప్ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా ఎల్ సి జి చైర్ పర్సన్, ఆర్డీఓ చిన్ని కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల భద్రతకు పరిశ్రమల యాజమాన్యాలు అధిక ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. అసెన్సియా పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదాల వంటివి మరలా పునరావృతం కాకుండా పటిష్ట మైన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల పూర్తి వివరాలు జిల్లా ఉన్నతాధికారులకు నివేదించాల న్నారు. భద్రతకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగితే వెంటనే స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ మాట్లాడుతూ మాక్ డ్రిల్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సేఫ్టీ ఆడిట్లు నిర్వహించి వాటి నివేదికలు యాజమాన్యాలు తప్పకుండా అమలు చేయాలన్నారు.ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పైడి చిన్నారావు మాట్లాడుతూ పరిశ్రమల్లో ముందస్తు తనిఖీలు నిర్వహించి, ఆఫ్ సైట్, ఆన్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ లు పటిష్టంగా అమలు చేయాలన్నారు. సిబ్బందికి నైపుణ్య శిక్షణ మరింత మెరుగు పరచాలన్నారు. కార్మికుల సంక్షేమానికి కర్మాగారాల తనిఖీ శాఖ అధికారులు ఎంతో కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జెఎన్. ఫార్మా సిటీ సెక్రటరీ జె. సుబ్బారావు, లోకల్ క్రైసిస్ గ్రూప్ సభ్యులు డాక్టర్ వాకా చంద్ర శేఖర్ రెడ్డి, డాక్టర్ హనుమంతు లక్ష్మణరావు, జి. రాకేష్ కుమార్, 189 వివిధ పరిశ్రమల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 36వ జాతీయ టెన్నీ కోయిట్ పోటీలలో పాల్గొను క్రీడాకారుల శిక్షణా శిబిరం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 4వ తారీఖు వరకు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ క్రీడా మైదానం జమ్మూలో జరగబోవు 36వ జాతీయ సబ్ జూనియర్ బాలబాలికల టెన్ని కోయిట్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు అనకాపల్లి మహాత్మ జ్యోతి బా పూలే ఆంధ్రప్రదేశ్ వెనకబడిన తరగతుల గురుకుల పాఠశాల క్రీడామైదానంలో ఈనెల 16వ తారీకు నుండి ఈ శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగింది. ఇక్కడ శిక్షణ పొందిన క్రీడాకారులు జాతీయ క్రీడ పోటీల్లో పాల్గొంటారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్ని కోయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, అధ్యక్షులు శ్రీ వైడి రామారావు తెలియజేశారు క్రీడాకారులను రాష్ట్ర సంఘ చైర్మన్, ఎమ్మెల్యే పిజివిఆర్ నాయుడు (గణబాబు) అభినందించారు, శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ అభివృద్ధి అధికారి శ్రీ యల్ వి రమణ సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు శ్రీ ఎల్లపు గోవింద నూక అప్పారావు (వాలీబాల్ గోవిందా) పి రమణారావు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఆంధ్రప్రదేశ్ టెన్నికోయిట్ అసోసియేషన్ శిక్షకులు జి రాజు, ఎం జె పి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మదన్ అంతర్జాతీయ టెన్నికాయిట్ క్రీడాకారుడు పి జె ఎం డి రామారావు, వి వినయ్ కుమార్ శిక్షకులగా పాల్గొన్నారు క్రీడాకారులను ఉద్దేశించి అనకాపల్లి జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ అధికారి ఎల్ వి రమణ మాట్లాడుతూ క్రీడల వల్ల మనోధైర్యం, మానసిక వికాసం, ధైర్య సాహసాలు, క్రమశిక్షణ అలవరుతుందని ఇప్పటికే ఈ టెన్నికోయిట్ క్రీడలో పాల్గొన్న అనేక మంది క్రీడాకారులు సుమారుగా 39 లక్షల రూపాయలు క్రీడా ప్రోత్సకాహాలు అందుకున్నారు, రాబోయే రోజుల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఇప్పటికే పోస్టల్ డిపార్ట్మెంట్ లో ముగ్గురు క్రీడాకారులకి ఉద్యోగ అవకాశాలు రావడం జరిగిందని రాబోయే రోజుల్లో మీరు కూడా సాధించాలంటే మంచి క్రమశిక్షణతో క్రీడలను నేర్చుకుని అది ప్రదర్శించి జమ్మూలో జరిగే జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడా పతాకాన్ని ఎగరవేయాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఎస్ వి సత్యనారాయణ మాట్లాడుతూ మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుందని అందుకు క్రీడల్లో నైపుణ్యం పొంది అనేక ఉద్యోగాలు సంపాదించుకున్న జాతీయ ఖో ఖో, కబడ్డీ ,వాలీబాల్ టెన్ని కాయిట్ క్రీడాకారులను ఉదాహరణగా సత్యనారాయణ తెలియజేశారు, అలాగే మీరు కూడా అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు జాతీయ పోటీల్లో పాల్గొని తుది జట్టును కేఎస్వి సత్యనారాయణ తెలియజేశారు బాలికల విభాగంలో కె జ్యోతిక హెచ్ స్పందన , హెచ్ దీక్షిత, (అనంతపూర్) ఆర్ సంస్కృతి (పశ్చిమ గోదావరి) కే ఇందు (విజయనగరం) పి శ్రావణ (శ్రీకాకుళం) అలాగే బాలుర విభాగంలో ఎస్.గౌతమ్ సంజయ్ (అనంతపూర్) ఎస్ సాయికుమార్ (విజయనగరం), కే శివ శంకర్ ప్రసాద్(తూర్పుగోదావరి జిల్లా), జి మహీధర్ (అనంతపూర్), బి సత్యనారాయణ (తూర్పుగోదావరి), డి రోహిత్ కుమార్(విశాఖపట్నం) పాల్గొంటారు.

## స్టైల్ ఐకాన్ కల్కి కేక్లాతో కలిసి 'న్యూ న్యూ యు' అనే సరికొత్త క్యాంపెయిన్ ని మొదలుపెట్టిన మ్యాక్స్ ఫ్యాషన్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దుబాయ్ కు చెందిన ల్యాండ్‌మార్క్ గ్రూప్ సంస్థ యొక్క అత్యంత ఇష్టపడే ఫ్యాషన్ బ్రాండ్ మాక్స్ ఫ్యాషన్. అలాంటి మ్యాక్ ఫ్యాషన్ ఇప్పుడు 'న్యూ న్యూ యు' పేరుతో సరికొత్త ప్రచారాన్ని మొదలుపెట్టింది. ప్రఖ్యాత నటి మరియు స్టైల్ ఐకాన్ కల్కి కేక్లాతో ప్రత్యేక సహకారంతో మ్యాక్స్ ఫ్యాషన్ బ్రాండ్ సరికొత్త అధ్యాయంలోకి అడుగు పెట్టడానికి సిద్ధమైంది. ఈ క్యాంపెయిన్ ద్వారా పునరుద్ధరించబడిన ఆత్మవిశ్వాసాన్ని ప్రధానంగా చాటి చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అంతేకాకుండా వినియోగదారులకు సరికొత్త అనుభూతిని కలిగించే కొత్త మార్పుని ఇది సూచిస్తుంది. పండుగ వేడుకలు లేదా స్నేహపూర్వక కలయిక (వర్క్ వేర్, క్యాజువల్ అవుట్‌ఫిట్‌లు, ఫ్యూజన్ ఫెస్టివ్ వేర్ లేదా హై-గ్లామ్ అకేషన్ వేర్) కోసం సరికొత్త ఆవిష్కరణలను సిద్ధం చేశారు. ఈ ప్రచారంలో ప్రధానంగా ఈ సీజన్ కు అద్భుతంగా నప్పే స్టైల్ ని హైలెట్ చేశారు.

ఈ స్టైలిష్ కలెక్షన్ ను వినియోగదారుల దగ్గరకు తీసుకెళ్లగలిగే అసాధారణ మరియు స్టైల్ ఐకాన్ చాలా అవసరం. అందుకే కల్కి కేక్లాతో తీసుకున్నారు. అన్నింటికి మించి ఆమె వ్యక్తిత్వానికి అనుగుణంగా ఉంటూనే సంప్రదాయ ఫ్యాషన్ సరిహద్దులను బద్దలు కొట్టగల ప్రత్యేక సామర్థ్యం ఉన్న వ్యక్తి కల్కి కేక్లా. కల్కి ఎంతో ప్రతిభావంతులైన నటి. ఆమె నటించే ప్రతి శక్తివంతమైన పాత్రతో తనను తాను తిరిగి ఆవిష్కరించుకుంటారు. ఇప్పుడు ఈ సరికొత్త 'న్యూ న్యూ యు' కలెక్షన్ తో, మ్యాక్స్ ఫ్యాషన్... వెస్ట్రన్ మరియు & ఫెస్టివల్ యొక్క లేటెస్ట్ స్టైల్స్ వ్యక్తిత్వంలోని విభిన్న కోణాలను అన్వేషిస్తుంది.

## మీషో యొక్క వార్షిక "మీషో మెగా బ్లాక్‌బస్టర్ సేల్" సెప్టెంబర్ 27న ప్రారంభమవుతుంది, 5 నిముషాలలోపు ప్రాసెస్ చేయబడిన తీక్షణ రీఫండ్‌లను పరిచయం చేస్తుంది




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలోని ఏకైక నిజమైన ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన మీషో ఈరోజు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మీషో మెగా బ్లాక్‌బస్టర్ సేల్‌ను ప్రకటించింది. 27 సెప్టెంబర్ 2024న ప్రారంభం కానుంది, ఈ పండుగ సీజన్‌లో భారతదేశం అంతటా వినియోగదారులకు అనేక సరసమైన ఎంపికలను అందించడానికి ఈ ఫెస్టివ్ సేల్ రూపొందించబడింది. 30 కేటగిరీలలో 20 లక్షల మంది విక్రయదారులు మరియు 12 కోట్ల ఉత్పత్తుల జాబితాలతో, మీషో పండుగ షాపింగ్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, సరసమైన ధరకు మరియు దేశవ్యాప్తంగా దుకాణదారులకు సౌకర్యవంతంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

మీషో మాల్‌తో, కంపెనీ ది1,000 జాతీయ, D2C మరియు ప్రాంతీయ బ్రాండ్‌ల యొక్క విభిన్నమైన మరియు ఎప్పటికప్పుడు విస్తరిస్తున్న పోర్ట్‌ఫోలియోతో ఈ పండుగ సీజన్‌లో మిలియన్ల మంది భారతీయులకు బ్రాండెడ్ ఉత్పత్తులకు ప్రాప్యతను ప్రజాస్వామ్యం చేస్తోంది.

గత రెండు నెలల్లోనే, మీషో లిబర్టీ, బాటా, రెడ్ టేప్, డబ్ల్యూ, ఆరేలియా, గో కలర్స్ మరియు ట్విన్‌బర్డ్స్ వంటి ప్రముఖ బ్రాండ్‌లను స్వాగతించింది.

| | |
|---|---|
| **పంచాంగం** | బుధవారం 25 -09-2024<br>క్రోధి నామ సంవత్సరము<br>దక్షిణాయణం, వర్షరుతువు<br>భాద్రపద మాసం |
| తిథి | : బ. అష్టమి సా. 05.00 |
| నక్షత్రం | : ఆర్ధ్ర తె. 03.40 |
| వర్జ్యం | : ప. 12.11 ల 01.46 |

# జిల్లా వ్యాప్తంగా పొలం పిలుస్తోంది



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తోంది రా కార్యక్రంమం జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామంలోను, గుమ్మలక్ష్మీపురం మండలం చినవంకాడర, దేరువాడ గ్రామాలలోను, సాలూరు మండలం కూర్మరాజుపేట, జీగరాం గ్రామాలలోను, బలిజపేట మండలం నరంనాయుడు వలస, గాలవిల్లి గ్రామాలలోను, సీతంపేట మండలం కిల్లాడ, పెదపోల్ల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. 'పొలం పిలుస్తోంది రా' కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రకృతి వ్యవసాయం, ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులు, సమగ్ర ఎరువుల యజమాన్యం, సమగ్ర పురుగుల యాజమాన్యం పద్ధతులు పాటించడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలసాయం సాధించవచ్చని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. రసాయనాలు, పురుగుమందులు వినియోగం తగ్గించాలని, వ్యవసాయ అధికారులు సూచించిన మోతాదులోనే పంటలకు రసాయన ఎరువులు వాడాలని, తద్వారా పెట్టుబడి వ్యయం తగ్గుతుందని, మట్టి నాణ్యత పెరుగుతుందని తెలిపారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వస్తున్న సాంకేతిక పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, ఉత్పత్తితో పాటు రైతులకు ఆదాయం పెరుగుదలకు అనుసరించవలసిన పద్ధతులను గూర్చి వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. సాగు ఖర్చులు తగ్గించి నాణ్యమైన దిగుబడి పెంపే లక్ష్యంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రూపొందిచినట్లు అధికారులు తెలిపారు. నూతన విధానాలను రైతులందరూ ఆచరించాలని, తద్వారా వారి ఆదాయం పెంచుకోవాలని తెలిపారు. ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఖరీఫ్, రబీ సీజన్‌లలో నాలుగు నెలలపాటు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని రైతులు వారి సందేహాలను అధికారులను అడిగి నివృతి చేసుకోవాలని తెలిపారు. రైతులకు వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## రియల్‌టైమ్ గవర్నెన్స్.. పౌర సేవలపై ప్రత్యేక ప్రాజెక్ట్

మేనేజ్‌మెంట్ వంటి అంశాల్లో రియల్‌టైమ్ గవర్నెన్స్ ద్వారా తీసుకోదగిన చర్యలపై అధికారులతో సీఎం చర్చలు జరిపారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లు వంటి వాటి ద్వారా డేటా విశ్లేషణ, ప్రభుత్వ సేవల అందజేత, నాణ్యతపై సమావేశంలో చర్చించారు.

## ఎందరో దేశాధినేతలు.. మరెందరో సీఈవోలతో భేటీ

## ప్రధాని మోదీ అమెరికా టూర్ విజయవంతం

గర్భాశయ క్యాన్సర్‌తో పోరాడటానికి భారతదేశం 7.5 మిలియన్ డాలర్లను సాయం చేసకోవాలని క్వాడ్ దేశాలు నిర్ణయించాయి.

మోదీ పర్యటన రెండో రోజుగా న్యూయార్క్‌కు తీసుకెళ్లారు. అక్కడ భారీ సంఖ్యలో హాజరైన భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్ఆర్ఐ కొలీజియంలో 13 వేల మందికి పైగా అమెరికన్-భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. భారతదేశ భవిష్యత్తు గురించి ప్రధాని మోదీ తన దృష్టిని ప్రదర్శించారు. ఇదిలా ఉండగా, తన అమెరికా పర్యటనలో రెండో రోజున, బోస్టన్, లాస్ ఏంజెల్స్‌లో కొత్త కాన్సులేట్‌లను ప్రారంభిస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. భారతదేశం-అమెరికా సంబంధాలను బలోపేతం చేయడంలో భారతీయ-అమెరికన్ కమ్యూనిటీ వారి పాత్రను ప్రధాని మోదీ ప్రశంసించారు. వారిని భారతదేశ బ్రాండ్ అంబాసిడర్‌లుగా పిలుస్తున్నారు. న్యూయార్క్‌లో, మోదీ పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌ను కూడా కలుసుకున్నారు. గాజాలో మానవతా సంక్షోభంపై ఆందోళన వ్యక్తం చేశారు. శాంతి కోసం భారతదేశం మద్దతును పునరుద్ఘాటించారు. భారతదేశం వృద్ధి అవకాశాలను, వివిధ రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంభావ్య ప్రయోజనాలను ప్రస్తావిస్తూ.. అగ్రశ్రేణి యుఎస్ టెక్ కంపెనీల సీఈఓలతో రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ప్రధాని మోదీ అమెరికా పర్యటన చివరి రోజు తయారీ, ఆవిష్కరణకు భారత్‌ను గమ్యస్థానంగా చూడాలని అమెరికన్ టెక్ కంపెనీలకు మోదీ విజ్ఞప్తి చేశారు. భారత్‌తో కలిసి అభివృద్ధి, డిజైన్, ఉత్పత్తి చేయాలని సూచించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధాని మోదీ ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ దిగ్గజాలతో సమావేశమయ్యారు. అసెంచర్, అడోబ్, గూగుల్, ఐబీఎం సహా 15 ప్రఖ్యాత కంపెనీల సీఈఓలు, ఛైర్మన్లు ఇందులో పాల్గొన్నారు.

గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, అడోబ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శంతను నారాయణ్, ఎన్విడియా సీఈవో జెన్‌సెన్ హాంగ్ సహా 15 కంపెనీల సీఈవోలు ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. పలు టెక్ కంపెనీల సీఈవోలతో సక్సెస్‌ఫుల్‌గా చర్చలు జరిగాయని, టెక్నాలజీ, ఇన్నోవేషన్ తదితర అంశాల గురించి చర్చించామని మోదీ తెలిపారు. మేడ్ ఇన్ ఇండియా గురించి ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు వెల్లడించారు. ప్రపంచంలో మేటి కార్పొరేట్ దిగ్గజాలతో కలిసి ఒకే వేదికపై కూర్చోవడం చాలా ఆనందంగా ఉందన్నారు మోదీ. భారత్‌లో సమర్ధవంతమైన డిజిటల్ ఏకోసిస్టమ్ ఉంది. భారత్ స్టార్టప్ హబ్‌గా ఉంది.. ప్రపంచంలో యూత్ టాలెంట్ కూడా భారత్ లోనే ఎక్కువగా ఉంది. పదేళ్ల నా పాలన చూసి ప్రజలు మళ్లీ ఆశీర్వదించారు. పెట్టుబడులు పెట్టే వారిని భారత్‌లో మంచి అవకాశాలు ఉన్నాయి. అద్భుతమైన పాలసీలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు.

భారత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ఉన్న మరిన్ని అవకాశాలను తాము అన్వేషిస్తామని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. న్యూయార్క్‌లో ప్రధాని మోదీ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో టెక్ దిగ్గజాలతో కలిసి పిచాయ్ పాల్గొన్నారు. డిజిటల్ ఇండియా విజన్‌తో భారతదేశాన్ని మార్చేందుకు ప్రధాని మోదీ దృష్టి సారించారని తెలిపారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగించారు మోదీ.. యుఎన్ సమ్మిట్ ఆఫ్ ఫ్యూచర్‌లో కీలక ఉపన్యాసం చేశారు.

## శాంతియుత ప్రపంచ పౌరులను తీర్చిదిద్దడంలో భావోద్వేగవిద్య కీలకం

సమాజానికి మార్గనిర్దేశం చేయడానికి అంతర్గత ప్రశాంతత ఎంతో ప్రధానమన్నారు. వ్యక్తిగత, సామాజిక సామరస్యాన్ని పెంపొందించడంలో అంతర్గత శాంతిని సాధించడం పునాది అని తెలిపారు. సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ ఆధ్యాత్మిక మేధస్సు విశిష్టతను వివరించారు. వ్యక్తులను తమ ఆంతరంగికంతో అనుసంధానం చేయడం, ఆధ్యాత్మిక అవగాహన, భావోద్వేగ విద్య అంశాలను వివరించారు. కరుణ, సానుభూతి కలిగిన నాయకత్వాన్ని పెంపొందించడానికి ఈ విధానం ఎంతో అవసరమన్నారు.

కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మాట్ పెరెల్ స్టీన్, డాక్టర్ చల్ల కృష్ణవీర్ అభిషేక్, శ్రీమతి వెన్నెల కంటి గాయత్రి సంయుక్తంగా రచించిన కోప రహిత సమాజం పుస్తకాన్ని వీసీ ఆచార్య జి.శశిభూషణ రావు ఆవిష్కరించారు. అనంతరం ఆచార్య మాట్‌ను జ్ఞాపికతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్కిటెక్చర్ విభాగాధిపతి ఆచార్య రేవతి, విభాగ పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీ టెట్ 2024 పరీక్షల పూర్తి షెడ్యూల్ ఇదే

చేయించుకోవచ్చని తెలిపారు. ఇందుకు పరీక్షా కేంద్రాల వద్ద అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తారని వెల్లడించారు. ఇతర సందేహాలు ఉంటే డైరెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్లు 9398810958, 6281704160, 8121947387, 8125046997, 7995789286, 9398822554, 7995649286, 9963069286, 9398822618 ఫోన్ నంబర్లకు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఫోన్ చేయవచ్చని సూచించారు.

**ఏపీ టెట్ 2024 పూర్తి షెడ్యూల్ ఇదే..**

అక్టోబరు 3 నుంచి 5 వరకు రెండు సెషన్స్‌లోనూ పేపర్ 2ఏ తెలుగు, కన్నడ, తమిళం, ఒడియా, ఉర్దూ, సంస్కృతం ల్యాంగ్వేజ్ పండిట్ పరీక్షలు జరుగుతాయి. అక్టోబర్ 6న ఎస్‌జీటీ పేపర్ 1ఏ, ఏబీ పరీక్షలు జరుగుతాయి. అక్టోబర్ 7 నుంచి 10 వరకు రెండు సెషన్‌లలోనూ ఎస్జీటీ పేపర్-1ఏ పరీక్షలు జరుగుతాయి. అక్టోబర్ 13న ఉదయం ఎస్జీటీ పేపర్ 1ఏ, మధ్యాహ్నం నుంచి ఎస్జీటీ పేపర్ 1 తెలుగు, హిందీ, కన్నడం, ఒడియా, తమిళం, ఉర్దూ పరీక్షలు జరుగుతాయి. అక్టోబర్ 14న ఉదయం ఎస్జీటీ పేపర్ 1ఏ తెలుగు, మధ్యాహ్నం పేపర్ 2ఏ గణితం, సామాన్య శాస్త్రం పరీక్షలు జరుగుతాయి. అక్టోబర్ 15, 16లలో ఉదయం పేపర్-2ఏ గణితం, సైన్సు.. అక్టోబర్ 16న రెండో సెషన్‌లో పేపర్ 2ఏ తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడం, ఒడియా, తమిళం, ఆంగ్లం పరీక్షలు ఉంటాయి. అక్టోబర్ 17, 18, 19 తేదీల్లో గణితం, సైన్సు, సాంఘిక శాస్త్రం పరీక్షలు జరుగుతాయి. అక్టోబర్ 20న పేపర్ 2ఏ తెలుగు, ఉర్దూ, హిందీ, కన్నడం, ఒడియా, తమిళం, ఆంగ్లం ఉండగా రెండో సెషన్‌లో సాంఘిక శాస్త్రం పరీక్ష నిర్వహిస్తారు. అక్టోబర్ 21న పేపర్ 2ఏ సాంఘిక శాస్త్రం నిర్వహించగా.. రెండో సెషన్‌లో పేపర్ 2బీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్ష ఉంటుంది. కాగా టెట్ పరీక్షకు మొత్తం 4,27,300 మంది దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే. వీరిలో ఇతర రాష్ట్రాల్లో సుమారు 24,396 మంది పరీక్ష రాయనున్నారు. అభ్యర్థులందరూ తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని విద్యాశాఖ సూచించింది.

## రక్తహీనతపై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రదేశాల్లో మొక్కలను నాటలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో వనం -మనం పేరిట కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, జిల్లాలో 3 లక్షల మొక్కలు నాటుతున్నామని, పచ్చదనంతో పర్యావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని అన్నారు. అనంతరం సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు గొండు సీతారామ్ మాట్లాడుతూ పౌష్టికాహార మాసోత్సవాలను సెప్టెంబర్ మాసంలోనే కాకుండా అన్ని మాసాల్లో నిర్వహించుకోవాలని పిలుపు నిచ్చారు. తద్వారా గర్భిణీలు, బాలింతలు, మహిళలు, ఆరేళ్లలోపు పిల్లల్లో రక్తహీనత సమస్య ఉండబోదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో మాసోత్సవాలను ఘనంగా జరుపుకోవడమే కాకుండా, రక్తహీనత కలిగిన వారి సంఖ్య తక్కువగా ఉండటం సంతోషకరమని అన్నారు. జిల్లా నుంచి రక్తహీనతతో గర్భిణీలు, బాలింతలు, మహిళలు, ఆరేళ్లలోపు పిల్లల్లో సమస్య వచ్చిందనే ఫిర్యాదులు అందరాదని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి డా. జి.జయలక్ష్మి అధ్యక్షత వహించి, ముందుగా కార్యక్రమ ఉద్దేశ్యాన్ని కలెక్టరుకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ మెంబర్ రజని, మెడికల్ ఆఫీసర్ డా.శ్రావణి, సీడిపిఓలు, సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్లు,సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

భంగం కలిగినప్పుడు ఆ ధర్మాన్ని ఆచరించే వాళ్లు మాట్లాడడం కూడా తప్పే అన్నట్లు చెబితే ఎలా..? ఇదే తప్పు ఓ మసీదుకు లేదా చర్చికి జరిగితే ఇలాగే మాట్లాడతారా..? దేశంలో హిందువులకు ఏం జరిగినా సరే మాట్లాడే హక్కు లేదా..?

మా హిందూ దేవతలను ఇష్టానుసారం వ్యంగ్యంగా మాట్లాడుతూ వారిపై రకరకాల జోకులు వేస్తుంటే మేము చూస్తూ ఊరుకోవాలా.. మా మనోభావాలు దెబ్బ తిన్న నోరు మూసుకొని ఉండాలా... ఇదేనా మీరు చెబుతున్న సెక్యూలరిజం..?

సినిమా ఇండస్ట్రీ వారిని కూడా నేను వేడుకుంటున్నాను. సనాతన ధర్మానికి సంబంధించిన విషయాల్లో ఇష్టానుసారం జోకులు వేయడం.. దాన్ని మీమ్స్ చేయడం సరికాదు. నిన్న ఓ సినిమా ఫంక్షన్ లో కూడా ఇలాగే జోకులు వేస్తున్నారు. సీరియస్ అంశాలను, ఎంతోమంది మనోభావాలతో ముడిపడి ఉన్న అంశాలను మాట్లాడే సమయంలో జాగ్రత్తగా మాట్లాడండి.

వైవీ సుబ్బారెడ్డిని విచారణకు రమ్మంటే ఫైల్స్, రికార్డ్స్ అన్ని అడుగుతున్నారు. మీ హయాంలో తప్పు జరిగితే దానికి సంబంధించిన ఫైల్స్ మీకు ఇవ్వాలా..? మీ హయాంలో ఇలాగే ఇచ్చారా..? కరుణాకర్ రెడ్డి తిరుమలలో పెద్ద యాక్టింగ్ చేశారు. తిరుమలలో ఏదైనా అపచారం జరిగితే తమ కుటుంబాలు నాశనం అవుతాయని ఆయనే శపథం చేశారు. మీ నాశనం మొదలైంది.. మిగతాది పైన ఉన్న భగవంతుడే చూసుకుంటాడు.

ఇంత పెద్ద అపచారం జరిగితే అప్పటి ఈవో ధర్మారెడ్డి గాయబ్ అయ్యారు. ఆయన ఎక్కడున్నారో కూడా తెలియదు. ఆయన హయాంలో తిరుమలను వ్యాపార, పర్యాటక కేంద్రంగా మార్చారు. ధర్మారెడ్డి కొడుకు చనిపోతే కనీసం 11 రోజులు కూడా ఆలయంలోకి వెళ్లకుండా ఉండలేకపోయారు. ఆగమశాస్త్రం పాటించే తిరుమలలో ఆయన ఇష్టానుసారం ప్రవర్తించారు.

హిందువులకు కూడా చేతులెత్తి మొక్కుతున్నాను. బయటకు రండి. సనాతన ధర్మ రక్షణ కోసం తుది వరకు పోరాడుతాను అవసరమైతే ప్రాణం కూడా ఇవ్వడానికి సిద్ధం. మనం పాటించే మత ధర్మానికి విఘాతం కలిగినప్పుడు కచ్చితంగా ప్రశ్నించాల్సిన బాధ్యత మనపై ఉంది. సనాతన ధర్మాన్ని ఎంతో హుందాగా వచ్చే తరానికి అందించాల్సిన బాధ్యత కూడా మనపై ఉంది. మన మౌనం ధర్మ వినాశనానికి దారి కాకూడదు.

# విశాఖ సమాచారమ్

బుధవారం 25-09-2024


## ప్రారబ్ధం ఎందుకు మారదు?

"అవశ్యం భావిభావానాం ప్రతీకారో భవేద్యది!
తదా దుఃఖై ర్న సీదేరన్ నల రామ యుధిష్ఠిరాః!!"
భావం:-

ప్రారబ్ధ కర్మఫల భోగాలను నివారించే పద్ధతి వుండి వుంటే, నల మహారాజు, రాముడు, ధర్మరాజు ముగ్గురూ అరణ్యంలో వుండి అనేక దుఖాలను అనుభవించి వుండేవారు కారు.

కష్టాలను తొలగించుకునే పరిహార పద్ధతులు ఉండి ఉంటే, భార్యని అడవుల పాలు చేసిన నలుడు, భార్యని మరొకడు ఎత్తుకుపోగా రాముడు, భార్యా వస్త్రాపహరణాన్ని, అదీ తమ సమక్షంలో నిండు సభలో జరగగా నిస్సహాయంగా చూసిన ధర్మరాజు వంటి మహానుభావులంతా తగిన పరిహారాలు చేసి వాటి లోంచి బయటపడి ఉండేవారు కదా.

పరీక్షిత్ రాబోయే మృత్యువుని దాటాలని, పాము కాటు పడకుండా ఎన్నో కట్టుదిట్టాలని చేసుకున్నాడు. కాని చివరికి పాము కాటుతోనే మరణించాడు కదా!!

అంతటి మహానుభావులే ప్రారబ్ధ కర్మ ఫలాన్ని తోసివేయలేక పోయినప్పుడు, ఇక సామాన్యుల విషయం చెప్పగలమా?

కాబట్టి పూర్వ జన్మల్లో మనం చేసిన చెడు పనులకి ఫలితంగా ఈ జన్మలో వచ్చే కష్టాలని అనుభవించి క్షయం చేసుకోవడం తప్ప పరిహారాలు అంటూ ఉండవు, అని, **'ధర్మసేతువు'** అనే గ్రంధంలోని పై శ్లోకానికి భావం.

ఏ జీవికి అయినా భూత కాలంలో చేసిన కర్మలని బట్టి ఈ రోజు నిర్మాణమై ఉంటుంది.

సూక్ష్మంగా చెప్పాలంటే, ప్రతి జీవి పూర్వ కర్మల తయారీ సరుకు.

పూర్వం అతను నీచపు పనులు, అశుద్ధమైన కర్మలు చేసి ఉంటే ఇప్పుడు అతడు నీచ జన్మని పొందుతాడు. పూర్వం ఉన్నతమైన పనులు, శుద్ధ కర్మలు చేసి ఉంటే ఇప్పుడతను ఉన్నతమైన జన్మని పొందుతాడు. ప్రారబ్ధం పూర్వకాలానికి సంబంధించినది. వెనకటి కర్మల వల్ల ఏర్పడింది.

ఓ సారి చేసేసిన కర్మలని మనం మళ్ళీ వెనక్కి వెళ్ళి మార్చుకోలేం. దాంతో వాటిని అనుసరించి వచ్చిన నేటి ప్రారబ్ధాన్ని కూడా మనం మార్చలేం. ప్రారబ్ధ కర్మ ఎంత శక్తివంతమైందో వివరించడానికి నిజంగా జరిగిన ఈ సంఘటనని కధగా ఉత్తర భారతదేశంలోని సత్సంగాల్లో చెప్తారు.

ఓ నాస్తికుడు ఓ రాత్రి తన దుకాణంలోనే కూర్చుని బట్టలు కుడుతూ, పక్కనే గుళ్ళో హరిదాసు చెప్పే హరికధని విన్నాడు.

"విధిని ఎవరూ తప్పించుకోలేరు. చెడైనా, మంచైనా సరే దానికి మనం తల ఒగ్గి అనుభవించి తీరాలి." చెప్పాడా హరిదాసు.

ఆ నాస్తిక దర్జీ వెంటనే లేచి వెళ్ళి హరిదాసుతో గట్టిగా చెప్పాడు "మనిషి తన స్వప్రయత్నంతో విధిని ఎదిరించ గలడు."

కొంత ఆధ్యాత్మిక పరిపక్వత గల ఆ హరిదాసు ఇలా బదులు చెప్పాడు. "సరే. ఈ రాత్రికి నీకు కర కర ఆకలి వేస్తున్నా ఎవరో బలవంతంగా తినిపించడం వల్లే నువ్వు తినాలని నీకు రాసి పెట్టి వుంది. దాన్ని తప్పించుకోగలవేమో చూడు. అప్పుడు నీకే తెలుస్తుంది." "తినాలా తినకూడదా అన్న స్వతంత్రం నాకుంది కాబట్టి నేను దాన్ని వుపయోగించుకుని వస్తే తినను. రేపు ఉదయం మీ దగ్గరకి వచ్చి మీరు తప్పని చెప్పి తీరతాను."

హరిదాసు నవ్వి ఊరుకున్నాడు. ఇంతలో ఇంటినించి దర్జీవాడి భార్య తన భర్త కోసం అన్నం తీసుకువచ్చింది. ఆకలి లేదంటే 'నేను కలిపి పెడతాను. రెండు ముద్దలు తినండి. రాత్రంతా పని చేయాలిగా' అని బతిమాలసాగింది. దర్జీవాడు వెంటనే భార్యకి చెప్పా పెట్టకుండా దగ్గరలో వున్న అడవికి వెళ్ళాడు. విశాలమైన ఓ చెట్టెక్కి దాని గుబురు కొమ్మల్లో దాక్కున్నాడు. తెల్లారేదాకా అతను చెట్టు దిగదలచుకోలేదు. కొద్ది సేపటికి ముగ్గురు బాటసారులు ఆ చెట్టు కింద ఆగి, అన్నం మూటలు విప్పారు. రాత్రికి ఆ చెట్టు కింద విశ్రమించి మర్నాడు వుదయం తమ ప్రయాణాన్ని కొనసాగించ దలచుకున్నారు. విస్తళ్ళలో అన్నం వడ్డించుకుని తినబోతూండగా దగ్గర నించి పెద్ద పులి గాండ్రింపు వినిపించింది. భయంతో వాళ్ళు ముగ్గురూ లేచి పరుగు లంకించుకున్నారు. వాళ్ళు వదిలి వెళ్ళిన ఆహార పదార్థాలు ఆకర్షణీయంగా కనిపించడమే కాక, వాటి నించి కమ్మటి వాసనలు వేయసాగాయి. అది విధి తనకి పెట్టే పరీక్షగా తలచి, పట్టుదలగా ఉన్న దర్జీవాడు చెట్టు దిగి వచ్చి ఆహారాన్ని ముట్టలేదు. చెట్టు మీదనే నిద్రకి ఉపక్రమించాడు. కొద్ది సేపటికి దర్జీకి అలికిడి వినబడటంతో కిందకి చూస్తే ముగ్గురు కొత్త వ్యక్తులు కనిపించారు. గ్రామంలోంచి వాళ్ళు దొంగిలించి తెచ్చిన నగల మూటల్లోని నగలని పంచుకున్నారు. "ఆహా! దేవుడు ఎంత దయామయుడో కదా! మన ఆకలిని గుర్తించి మనకోసం అన్నం సిద్ధం చేసాడు." ఆహారాన్ని చూసి చెప్పాడు ఒక దొంగ. వెంటనే రెండో దొంగ దాన్ని ఖండిస్తూ చెప్పాడు. "మూర్ఖుడా! ఇది దేవుడి పని కాదు. ఎవడో మనం దొంగిలించాక ఇక్కడికే వస్తామని కనిపెట్టి, ఈ భోజనాన్ని అమర్చాడు. దీంట్లో ఏ విషమో కలిపి మనం తిని చావగానే ఈ నగలని కాజేయాలని వాడు ఎత్తు వేసి వుంటాడు."

"అవును. ఈ భోజనం ఏర్పాటు చేసినవాడు ఈ చుట్టుపక్కలే ఎక్కడో దాక్కుని ఉంటాడు. వాడ్ని వెదుకుదాం పదండి." మూడో దొంగ చెప్పాడు.

దొంగలు ముగ్గురూ తమ దగ్గరున్న కాగడాలతో ఆట్టే సేపు వెదక్కుండానే చెట్టు కొమ్మల్లో దాక్కుని వున్న దర్జీ వాడ్ని చూసి కిందకి దింపారు. "దీంట్లో ఏం కలిపావు? అసలు మేం ఇక్కడికి వస్తామని నీకెలా తెలుసు?" గద్దించారు దొంగలు. ఆ ఆహారం అక్కడికి ఎలా వచ్చిందో చెప్పాడు. వాళ్ళు దర్జీవాడి మాటలు విశ్వసించలేదు. "సరే. నువ్వు చెప్పిందే నిజమైతే ఈ అన్నం తిను." ఆజ్ఞాపించారు. "ఇప్పుడు కాదు. సూర్యోదయం అయాక తింటాను." దర్జీవాడు వెంటనే అన్నం తినడానికి అంగీకరించక పోవడంతో దొంగలు ముగ్గురికీ వీడు అన్నంలో విషం కలిపాడన్న అనుమానం బలపడింది. దాంతో వెంటనే ఆ అన్నం తినకపోతే చంపుతామని బెదిరించారు. "చంపండి. అప్పుడు నేను విధిని జయించినవాడ్ని అవుతాను. కాని తినను." మొండిగా చెప్పాడు వాడు.

ఆ "వీడి చేత ఈ విషం కలిపిన అన్నం తినిపించి చంపుదాం." ఓ దొంగ, వాడ్ని కదలకుండా పట్టుకున్నాడు.

రెండో దొంగ దర్జీవాడి నోరు పగలదీస్తే మూడోవాడు బలవంతంగా వాడి నోట్లో అన్నం కుక్కి నీళ్ళు తాగించి ఆ అన్నం మొత్తం వాడి కడుపులోకి దిగేలా చేసాడు. ఎంత సేపటికీ వాడు చావకపోవడంతో ఆ దొంగలకి అతను నిజమే చెప్పాడనుకున్నారు.

"అందులో విషం కలపకపోతే మరి చావడానికి కూడా సిద్ధ పడ్డావు కాని ఎందుకు తిననన్నావు?"ఆశ్చర్యంగా అడిగారు దొంగలు.

తను ఆ చెట్టు మీద ఎందుకు దాక్కున్నాడో దొంగలకి వివరించాడు దర్జీవాడు. మర్నాడు వాడు హరిదాసు దగ్గరకి వెళ్ళి జరిగింది చెప్పాడు. "ప్రతీది మన ప్రారబ్ధ కర్మ ప్రకారమే జరుగుతుంది అని నీకు ఇప్పుడు అర్ధమైందా? నా మాటలకి నీకు రోషం వచ్చి ఆ అడవికి వెళ్ళి అక్కడ దాక్కోవడం, ముగ్గురు బాటసారులు అన్నం తేవడం, పులి అరవడం, వాళ్ళు పారిపోయాక దొంగలు రావడం, వాళ్ళల్లో ఒకరికి అది విషం కలిపిన అన్నం అని అనుమానం కలగడం మొదలైనవన్నీ నీ ప్రారబ్ధ కర్మని తీర్చడానికి సహకరించడానికి ఆ విధాత రాసిన సహాయ కర్మలే తప్ప వేరు కావు. ప్రతీ ప్రారబ్ధ కర్మ తీరడానికి ఇలా మనతో ప్రమేయం వున్న లేదా లేని అనేక సంఘటనలు, వస్తువులు, మనుషులు అందుకు సహాయకారులుగా వుంటారు." వివరించాడు హరిదాసు. ఆ దర్జీవాడి పేరు మాలుకా దాస్. ఇప్పటి అలహాబాద్ దగ్గర్లో వున్న 'కడే కి మాయి' అనే గుడి దగ్గర ఆ తర్వాత అతను తపస్సు చేసుకుని ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితికి చేరుకున్నాడు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. eT-North-WAT-31-2024, తేదీ. 17.09.2024

పని పేరు: వాల్తేరు డివిజన్ యొక్క అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/రాయగడ వారి పరిధిలోని RV లైను పైన "కంప్లీట్ రెన్యూవల్ ఆఫ్ టర్నవుట్ కొత్త KG తోటి (1 IN 8 1/2) కర్వ్ స్విచ్ & CMS క్రాసింగ్ PSC లేఅవుట్ పైన-17 సెట్లు, CS+CMSC 1 IN 12-10 సెట్లు మరియు 1 IN 16-3 సెట్లు & రాయపూర్-విజయనగరం లైను అప్ లైను పైన కి.మీ. 388.186 నుండి 407.563 వరకు 19.377 TKM పొడవు కొరకు త్రూ ఫాస్టెనింగ్ రెన్యువల్ కొత్త ఎలాస్టిక్ ఫాస్టెనింగ్స్ తోటి నిర్వర్తించుటకు సంబంధించి వేర్వేరు ఏ.వే పనులు నిర్వహించుట.

సుమారు పని విలువ: ₹1,50,93,353.25.

బయానా: ₹2,25,500/-, పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు.

టెండరు ముగింపు తేదీ & సమయం:

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందుకున్నట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్సైట్ నందు లభిస్తాయి.

సూచన: ఔత్సాహిక టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సంబోధించియున్నది. వెబ్సైట్ www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఇంజనీరు (నార్త్), వాల్తేరు

PR-550/P/24-25


# వేట నిషేధ భృతిని వెంటనే ఇవ్వాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో చేపల వేట నిషేధకాలంలో మత్స్యకారులకు జీవన బృతి నిమిత్తం ఇవ్వాల్సిన పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోందనీ సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె. లోకనాథం అన్నారు.ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజుల పాటు సముద్రంలో చేపల వేట నిషేదించిన ప్రభుత్వం ఆ వేటపై ఆధాపడి జీవిస్తున్న మత్స్యకారులకు పరిహారం చెల్లించకపోవడం అన్యాయం. వాస్తవానికి నిషేద రోజుల్లోనే పరిహారం ఇవ్వాల్సి వుండగా నిషేదకాలం గడువు ముగిసి 3 నెలలు గడిచినా పరిహారం చెల్లించకపోవడం అంటే మత్స్యకారుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వుందో అర్ధమౌతుంది. కుటుంబ పోషణ కోసం ఇంట్లో వున్న బంగారు వస్తువులను తాకట్టుపెట్టుకొని కుటుంబ అసరాలు తీర్చుకోవల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వం తక్షణమే మత్స్యకారులకు జీవనబ్రుతిని వెంటనే విడుదల చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. ఎన్నికల్లో పరిహారాన్ని 10వేల నుంచి 20 వేలు పెంచుతామన్న హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అర్హులందరికీ 20వేలు చొప్పున మత్స్యకార కుటుంబాలన్నింటికి పరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం ప్రభుత్వాన్ని కోరుతుంది అన్నారు.

# కూండ్రం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలో కూండ్రం గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామ రైతులు అందర్నీ తీసుకుని వివిధ శాఖల అధికారులతో వరి క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. ఈ సందర్శనలో వరి పొలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను మరియు ఎరువుల యాజమాన్యం పురుగుమందుల పిచికారి ప్రస్తుతం పంటలో ఆకు ముడత తెగులు మరియు పాము కూడా తెగులు పరిశీలించడం జరిగింది దీని గాను రైతులకు సూచించిన సూచించిన పురుగుమందులను పిచికారి చేయవలసిందిగా కోరడమైనది. మరియు వరి పంట వేసి 40 రోజులు అయిన కారణంగా గట్ల మీద గడ్డిని శుభ్రం చేసినట్లయితే తెగుళ్ళని నివారించుకోవచ్చని తెలపడం అయినది ఇంకొక 15 రోజుల్లో చిరు పట్టుదశకు పంట చేరుకుంటుంది కాబట్టి రైతులందరూ విధిగా యూరియా 25 కేజీలు మరియు పటాస్ 20 కేజీలు ఎకరానికి వేసుకున్నట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చునని చెప్పడం జరిగింది క్షేత్ర సందర్శన అనంతరం కౌంటర్ గ్రామంలో కమ్యూనిటీ హాల్ నందు రైతులకు మీటింగ్ ఏర్పాటు చేసి వివిధ శాఖల నుంచి ముఖ్యంగా వ్యవసాయక శాఖ నుంచి ఉద్యాన శాఖ పశుసంవర్ధక శాఖ మార్కెటింగ్ శాఖ సూక్ష్మ నీటిపారుదల చెరుకు పరిశోధన స్థానం నుండి వచ్చిన శాస్త్రవేత్తల ద్వారా రైతులకు వివిధ పంటలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి కూలంకుషంగా చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో అనకాపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు రామారావు మురళి శాస్త్రవేత్త చంద్రశేఖర రావు వ్యవసాయ శాఖ నుండి మండల వ్యవసాయ అధికారి రంగాచారి పసుపు శాఖ నుండి రామారావు ఉద్యాన శాఖ నుండి లావణ్య గారు సర్పంచ్ నందారపు లక్ష్మీ సూరిబాబు ఎంపీటీసీ జట్టి నాగమణి అప్పారావు మరియు ఈశ్వరమ్మ నాయుడు సత్యనారాయణ మరియు కోండ్రం గ్రామ సహాయకుడు సంతోష్ పాల్గొనడం జరిగింది వ్యవసాయ శాఖ ద్వారా ముఖ్యంగా అందరూ విధిగా విధిగా పంట నమోదు చేయించుకోవాలని కోరడమైనది.

# సంక్షోభంలో సంక్షేమం అమలు చేసిన ఘనత చంద్రబాబుదే



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సంక్షోభంలో ఉన్న ఏ పీ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది అని బోనెల విజయచంద్ర అన్నారు. బలిజిపేట మండలం నారంనాయుడువలస గ్రామంలో 100 రోజుల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మంగళవారం పాల్గొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాల అమలుపై ప్రజలకు వివరించారు. వరదల్లో బాధితులతో మమేకమై కష్ట పడి పనిచేసి ప్రజల కష్టాలు తెలుసుకొని సహాయ కార్యక్రమాలు చేసిన ఘనత చంద్రబాబు కే దక్కిందన్నారు. డ్వాక్రా మహిళలకు అండగా నిలిచి అడిగినంత రుణాన్ని అందజేసేందుకు ముఖ్య మంత్రిచంద్రబాబు ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. పంట చేతికి రాక మునుపే ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేస్తున్నారన్నారు. కార్యక్రమం అనంతరం ఇది మంచి ప్రభుత్వం, పొలం పిలిపించింది పోర్టర్ విడుదల చేశారు. ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్స్ అంటించడం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జే డీ, మండల ప్రత్యేక అధికారి రాబర్ట్ పాల్, పార్టీ అధ్యక్షులు వేణుగోపాలనాయుడు, గ్రామ సర్పంచ్ ఎస్ వెంకట రమణ, తెదేపా అరకు పార్లమెంట్ బీ సీ సెల్ అధ్యక్షులు బీ. రవికుమార్, గొట్టపు వెంకట్ నాయుడు, మండల పెద పాపినాయుడు, ఎం పీ డీ వో విజయలక్ష్మి, తెదేపా, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు - బుద్ద నాగ జగదీష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వందరోజుల పాలన పై 81 వ డివిజన్ లో పాత 16వ వార్డు బొత్స వారి వీధిలో కూటమి ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన వాగ్దానాలు ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యమని ఇంటింటి ప్రచారంలో కరపత్రాలు పంచుతూ మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. జగన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి 14 లక్షల కోట్లు అప్పులు చేసి ప్రజలపై పన్నుల భారం వేసి రాష్ట్రానికి తీరని నష్టం కలిగించారని, జగన్ రెడ్డి పాలను వ్యతిరేకించి కూటమి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఎవరు ఊహించనత మెజార్టీలతో గెలిపించారని, ప్రజలు నమ్మకాన్ని వమ్ము కాకుండా చంద్రబాబు పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషిచేసి సూపర్ సిక్స్ పథకాలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారని, ముందుగా పెన్షన్ 3000 నుండి 4000 చేశారని, మెగా డీఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులు ఎప్పటినుంచో చూస్తున్న ఉద్యోగాల కోసం వారికి 16 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ చేశారని, దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తున్నారని, బీసీలకు రక్షణ చట్టాన్ని వచ్చే శాసనసభ సమావేశాల్లో నిర్ణయం తీసుకుంటున్నారని నాగ జగదీష్ తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన అవకతవకలు అవినీతిని భక్తులకు ఇచ్చే లడ్డు విషయాలపై ప్రక్షాళనలు చేయిస్తున్నారని రానున్న రోజుల్లో తిరుమలలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్టీయూసీ ఉపాధ్యక్షులు దొడ్డి జగదీశ్వరరావు జిల్లా ప్రచార కార్యదర్శి కాండ్రేగుల సత్యనారాయణ బిజెపి నాయకులు కొణతాల అప్పలరాజు జామి శంకర్రావు వామాల బుజ్జి మద్దిల సూర్యం బుద్ధ సీతారాం కొణతాల బాల తెలుగు మహిళా నాయకురాలు బుద్ధ చంద్రావతి సచివాలయం కార్యదర్శి మల్లేశ్వరరావు సిబ్బంది సోములు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 68 ఫిర్యాదులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీసు కార్యలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన 68 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితరలి ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారు మరియు అదనపు ఎస్పీలు నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్., హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు, ఎస్సై డి.వెంకన్న పాల్గొన్నారు.

# 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో లో పాల్గొన్న సురేంద్ర



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 81 వ డివిజన్ కస్పా వీధిలో నిర్వహించిన" ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తో కలిసి తెలుగుదేశం నేత మళ్ల సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మళ్ల సురేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 100 రోజుల్లో చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లు రూ.3 వేలు నుండి 4 వేల రూపాయలకు పెంచిందని, 2024 ఏప్రిల్ నుంచి పెంచిన పింఛను జూలై నెలలో 7వేల చొప్పున లబ్ధిదారులకు అందించామని వివరించారు. అదేవిధంగా అంగవైకల్యం కలవారికి, బెడ్ రిడెన్ వారికి రూ .15 వేల వరకు పింఛను పెంపు చేయడం జరిగిందని, ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించి బడుగు బలహీన శ్రామిక వర్గాలకు రూ. 5 కే అల్పాహారం, 5 రూపాయలకే భోజనం అందిస్తోందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా ఇచ్చిందన్నారు. నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ మెగా డీఎస్సీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి మొదట సంతకం చేశారని గుర్తు చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి ..ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను గోడకు అతికించారు. కార్యక్రమంలో ఎండకుర్తి అప్పలరాజు, కోటిపల్లి శ్రీను, సతీష్, భాగ్యలక్ష్మి, ఎండపల్లి శేఖర్, సచివాలయం సిబ్బంది మహేష్, పి వెంకటేష్, ఇందు, గాయత్రి, కరుణ, నహీదా, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీనివాసుని క్షమాపణ మహాయజ్ఞం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం ఉదయం 9.30 గంటల నుంచి 5 గంటల వరకు ఎల్ఐసి బిల్డింగ్, అంబేద్కర్ విగ్రహం వద్ద గత ప్రభుత్వం హయాంలో ఏర్పాటైన పాలక మండలి వ్యవహార శైలి, లడ్డూ కల్తీ ద్వారా చేసిన అపచారానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్షకు మద్దతుగా "మహాయజ్ఞం" జరుగును.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, వివిధ నియోజవర్గ ఇన్చార్జి లు, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లు, ఉత్తరాంధ్ర జిల్లాల కో ఆర్డినేటర్ లు, జిల్లా నాయకులు, గ్రేటర్ విశాఖ కార్పొరేటర్లు , మాజీ కార్పొరేటర్ లు ,వార్డ్ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు,కూటమి శ్రేణులు, వీర మహిళలకు, పార్టీ కార్యకర్తలు, టీడీపీ, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరుతున్నాము. దీక్షలో పాల్గొనే వారు తెలుపురంగు వస్త్రములు ధరించి, ఉపవాసం తో దీక్షలో పాల్గొనవలెను.

# పక్షవాతం

పక్షవాతం చెట్టంత మనిషిని హఠాత్తుగా కుప్పకూలేలా చేస్తుంది. కాలూ చేయి చచ్చుబడేలా చేసి, మంచాన పడేస్తుంది. అవయవాలు స్వాధీనంలోకి వచ్చినా ఎంతోకొంత వైకల్యం వేధిస్తూనే ఉంటుంది. పక్షవాతం బాధితుల్లో 30% మంది ఇలాంటివారే. రోజువారీ పనులకు ఇతరుల మీద ఆధారపడుతున్నవారే. కేవలం నూటికి 30 మందే మునుపటి స్థితికి చేరుకుంటున్నారు. మరో 30% మంది మృత్యువాత పడుతున్నారు. నిజానికి పక్షవాతాన్ని చాలావరకూ నివారించుకోవచ్చు.

పక్షవాతం కేసులు రోజురోజుకీ పెరుగుతుండటం ఆందోళనకరం. 25 ఏళ్లు దాటినవారిలో ప్రతి నలుగురిలో ఒకరు దీని బారినపడుతున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. సాధారణంగా 60 ఏళ్లు దాటినవారిలో దీన్ని చూస్తుంటాం. కానీ ఇప్పుడు 30ల్లో, 40ల్లోనూ ఎంతోమంది దీని బారినపడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. కాబట్టి ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కలిగుండటం తప్పనిసరి.



**రెండు రకాలు:** పక్షవాతం రెండు రకాలు. **ఒకటి**- మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే నాళాల్లో రక్తం గడ్డలు ఏర్పడటం వల్ల వచ్చేది (ఇస్కీమిక్). పక్షవాతం కేసుల్లో ఇదే ఎక్కువ. సుమారు 85% మందిలో ఇలాంటి రకం కనిపిస్తుంటుంది.

**రెండు**- మెదడులో రక్తనాళాలు చిట్లిపోయి రక్తస్రావం కావటం వల్ల తలెత్తేది (హెమరేజిక్). పక్షవాతం బారినపడుతున్న దాదాపు 15% మంది దీనికి గురవుతున్నారు.

ప్రధాన ముప్పు కారకాలు: పక్షవాతానికి అధిక రక్తపోటు, మధుమేహం, పొగ తాగటం.. జర్దా, గుట్కా, ఖైనీ నమలటం.. అతిగా మద్యం తాగటం, కుటుంబంలో ఇంతకుముందు ఎవరికైనా పక్షవాతం వచ్చి ఉండటం ప్రధాన ముప్పు కారకాలు. గుండె లయ తప్పటం వంటి కొన్ని గుండెజబ్బులూ కారణం కావొచ్చు. ఇలాంటివారికి రక్తం గడ్డలు ఏర్పడే ముప్పు ఎక్కువ. ఇవి మెదడు రక్తనాళాలకు చేరుకొని పక్షవాతం సంభవించొచ్చు. మరోవైపు జన్యు స్వభావమూ మన భారతీయులకు ముప్పు తెచ్చిపెడుతోంది. పాశ్చాత్యదేశాల కన్నా మనదేశంలో పదేళ్ల ముందే పక్షవాతం దాడి చేస్తోంది.

**వీలైనంత త్వరగా చికిత్స:** ఇస్కీమిక్, హెమరేజిక్ పక్షవాతాలకు చికిత్సలు రెండూ వేర్వేరే. ఒకదానికి చేసే చికిత్స మరోదానికి భిన్నం. కాబట్టి వీటి మధ్య తేడా తెలుసుకోవటం ముఖ్యం. ఇందుకు సీటీ స్కాన్ ఉపయోగపడుతుంది. సమస్యను నిర్ధారించి ఎంత త్వరగా చికిత్స చేస్తే అంత మంచి ఫలితం కనిపిస్తుంది. మెదడుకు రక్త సరఫరా ఆగిపోతే ప్రతి నిమిషానికి 20 లక్షల నాడీ కణాలు చనిపోతాయి. ఇవి తిరిగి కుదురుకోవు. అందుకే ప్రతి నిమిషమూ అమూల్యమే. వీలైనంత త్వరగా చికిత్స ఆరంభించి, మెదడుకు తిరిగి రక్త సరఫరా చేయగలిగితే నాడీ కణాలు చనిపోకుండా, మెదడు మరీ ఎక్కువగా దెబ్బతినకుండా చూడొచ్చు. ఫలితంగా త్వరగా కోలుకోవటానికి వీలుంటుంది. ఆలస్యమైనకొద్దీ నాడీ కణాలు దెబ్బతింటూనే వస్తుంటాయి. ప్రాణాపాయమూ సంభవించొచ్చు. ముఖ్యంగా అధిక రక్తపోటు మందులు క్రమం తప్పకుండా వేసుకోకపోయినా, హైబీపీ ఉన్న సంగతి తెలియక పోయినా, తెలిసి నిర్లక్ష్యం చేసినా పక్షవాతం తీవ్రంగా దాడి చేస్తుంది. తీవ్రమైన తలనొప్పి, వాంతులతో కోమాలోకి వెళ్లిపోయే ప్రమాదముంది. నాలుగున్నర గంటల్లోపు గడువును అమూల్య సమయం (గోల్డెన్ అవర్)గా భావిస్తారు. ఈ గడువు లోపు చికిత్స ఆరంభిస్తే మెదడు మరీ ఎక్కువగా దెబ్బతినకుండా చూసుకోవచ్చు. ఇప్పుడు రక్తం గడ్డలను కరిగించే మంచి మందులు ఉన్నాయి. వీటిని సమయానికి ఇస్తే చాలామందిని మంచాన పడకుండా, ప్రాణాపాయం సంభవించకుండా కాపాడుకోవచ్చు. హెమరేజిక్ పక్షవాతానికి చికిత్స కష్టమనే చెప్పుకోవాలి. ఎందుకంటే నేరుగా మెదడులో రక్తస్రావాన్ని ఆపలేం. రక్తం గడ్డకట్టే ప్రక్రియలను ఉత్తేజితం చేయటం ద్వారా రక్తస్రావాన్ని తగ్గించటమో లేదా ఆపటమో చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు ప్రయోగాత్మకంగా రక్తస్రావాన్ని ఆపే ట్రానిగ్జామిక్ యాసిడ్ వంటి కొత్త మందులనూ ప్రయత్నిస్తున్నారు. కొందరికి రక్తస్రావమైన చోట చుట్టుపక్కల లేదా మెదడులో వాపు తలెత్తి తలలో ఒత్తిడి బాగా పెరుగుతుంది. వీరికి వాపు తగ్గించే మందులు అవసరం. కొన్నిసార్లు ఒత్తిడిని తగ్గించటానికి సర్జరీతో పుర్రెలో కొంత భాగాన్ని తొలగించాల్సి వస్తుంది. గుండెజబ్బులు గలవారిలో కొందరు రక్తాన్ని పలుచగా ఉంచే మందులు వేసుకుంటుంటారు. ఇలాంటివారికి పక్షవాతం వస్తే విరుగుడు మందులు ఇవ్వాల్సి ఉంటుంది.

**స్వల్ప పక్షవాతం విభిన్నం:** కొందరిలో పక్షవాతం స్వల్పంగా (ట్రాన్సియెంట్ ఇస్కీమిక్ ఎటాక్) వస్తుంటుంది. ఇందులో లక్షణాలు కొద్దిసేపే ఉండి, వాటంతటవే పోతాయి. దీన్ని చాలామంది తేలికగా తీసుకుంటారు. ఇది మున్ముందు నిజంగా పక్షవాతం రాబోతోంది అనటానికి హెచ్చరిక. స్వల్ప పక్షవాతం వచ్చిన తొలి మూడు రోజుల్లో లేదా వారంలో పెద్ద పక్షవాతం వచ్చే ముప్పు చాలా ఎక్కువ. కాబట్టి నిర్లక్ష్యం చేయొద్దు.

**టైమ్ ఈజ్ బ్రెయిన్**

ప్రస్తుతం చిన్నా పెద్దా తేడా లేకుండా చాలామంది పక్షవాతం బారినపడుతున్నారు. దీని మూలంగా ఎంతోమంది జీవనోపాధి కోల్పోతున్నారు. గుండె జబ్బుల్లో టైమ్ ఈజ్ మజిల్ అనే నానుడి ప్రచారంలో ఉంది. అంటే ఎంత త్వరగా చికిత్స మొదలెడితే గుండె కణజాలాన్ని అంత ఎక్కువగా కాపాడుకోవచ్చని. పక్షవాతం విషయంలోనూ టైమ్ ఈజ్ బ్రెయిన్ అని చెప్పుకోవాలి. ఎంత త్వరగా చికిత్స చేస్తే అంత త్వరగా కోలుకుంటారు. చికిత్స మూడు గంటలు ఆలస్యమైతే 30 ఏళ్ల ముందే వృద్ధాప్యంలోకి జారిపోతారు. తమ పనులు తాము చేసుకోలేరు. కుటుంబానికి భారంగా మారతారు. 30, 40 ఏళ్లలోనే పక్షవాతం బారినపడితే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే భయమేస్తుంది. కాబట్టి అంతా జాగ్రత్తగా ఉండాలి. జబ్బు వచ్చాక బాధపడే కన్నా ముందు నుంచే నివారణ చర్యలు తీసుకోవాలి. జీవనశైలిని మార్చుకోవటం, అధిక రక్తపోటు సమస్య ఉంటే ముందే గుర్తించి మందులు వాడటం చాలా ముఖ్యం. తెల్ల బియ్యానికి బదులు దంపుడు బియ్యం తినాలి. అదీ మితంగానే. అలాగే పప్పులు, కూరగాయలు విధిగా తీసుకోవాలి. నెయ్యి, నూనె పదార్థాలు మితంగా తీసుకోవాలి. యోగా.. ముఖ్యంగా సూర్య నమస్కారాలు చేయటం ఉత్తమం.

**విలువైన సమయం దాటినా..**

మెదడు రక్తనాళంలో రక్తం గడ్డను కరిగించే మందులను నాలుగున్నర గంటల్లోపే ఇవ్వాల్సి ఉంటుంది. ఇవి కొందరిలో పనిచేయకపోవచ్చు కూడా. మరెలా? ఇక్కడే మెకానికల్ థ్రాంబెక్టమీ ఉపయోగపడుతుంది. నాలుగున్నర గంటల విలువైన సమయం దాటినా ఆరు గంటల లోపు దీన్ని చేయొచ్చు. అరుదుగా కొందరికిలో 24 గంటల వరకూ చేసే అవకాశముంది. ఇందులో మోచేతి దగ్గరి నుంచి గానీ తొడ దగ్గరి నుంచి గానీ రక్తనాళం ద్వారా సన్నటి గొట్టాన్ని మెదడులోకి పంపించి, అక్కడున్న గడ్డను తొలగిస్తారు. దీనికి రక్తం గడ్డను కరిగించే మందులూ తోడైతే మరింత మంచి ఫలితం కనిపిస్తుంది.

**బీ ఫాస్ట్‌గా..**

అదృష్టవశాత్తు కొందరికి ముందుగానే పక్షవాతం హెచ్చరిక లక్షణాలు కనిపిస్తుంటాయి. వీటిని గుర్తించటం చాలా చాలా ముఖ్యం. బీ ఫాస్ట్ (B-E-F-A-S-T) అనే ఆంగ్ల అక్షరాల ఆధారంగా వీటిని తేలికగా గుర్తుపెట్టుకోవచ్చు.

**బీ**-తూలిపోవటం. చిన్నమెదడులో పక్షవాతం సంభవించినప్పుడు శరీర నియంత్రణ కోల్పోయి కళ్లు తిరిగినట్టు అనిపించొచ్చు, కింద పడిపోవచ్చు. మగతగా అని పించొచ్చు. **ఇ**- చూపు హఠాత్తుగా మసకబారొచ్చు.

**ఎఫ్**- ముఖంలో నోరు పక్కకు పోవటం.**ఏ**- ఒక చేయి బలహీనం కావటం.**ఎస్**- మాటలో తేడా, తడబడటం, తత్తర పడటం.**టీ**- ఇది సమయానికి గుర్తు. ఇలాంటి లక్షణాల్లో ఏది కనిపించినా తాత్సారం, నిర్లక్ష్యం చేయరాదు. పక్షవాతానికి చికిత్స చేసే అన్ని సదుపాయాలు గల ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

**రిహాబిలిటేషన్ దన్ను** పక్షవాతం వచ్చిన తర్వాత 30 శాతం మంది పూర్తిగా కోలుకుంటారు. మిగతా వారికి వైకల్యం సంభవిస్తుంది. సరిగా నడవలేకపోవటం, మాట్లాడలేకపోవటం వంటివి బాగా ఇబ్బంది పెడతాయి. ఇవి నెమ్మదిగా మెరుగవుతూ వస్తుంటాయి. రిహాబిలిటేషన్ చికిత్స తీసుకుంటే మరింత త్వరగా కోలుకోవటానికి వీలవుతుంది. ఇందులో ఫిజియోథెరపీ ముఖ్యం. పక్షవాతం వచ్చినప్పుడు శరీర బలమే కాదు, ఆత్మ విశ్వాసమూ సన్నగిల్లుతుంది. ముందుగా కాలూ చేయీ పట్టుకొని నడిపించి, నమ్మకం కలిగిస్తారు. ఫిజియోథెరపీ మూలంగా కండరాల సామర్థ్యం పెరుగుతుంది. నడక మెరుగవుతుంది. శరీర నియంత్రణ సాధ్యమవుతుంది. స్పీచ్ థెరపీతో మాటలు వస్తాయి. కాకపోతే ఇందుకు కాస్త సమయం పడుతుంది. మూడు నెలల నుంచి ఏడాది వరకూ పట్టొచ్చు. పక్షవాతం బాధితులకు ఆలోచన, జ్ఞాపకశక్తి శక్తీ తగ్గుతాయి. చాలాసార్లు రంగులు గుర్తించలేకపోతారు. దీన్ని సరిచేయటానికీ ఇప్పుడు విషయగ్రహణ సామర్థ్యాన్ని పెంచే కాగ్నిటివ్ రిహాబిలిటేషన్ కూడా అందుబాటులోకి వచ్చింది. కండరాల బిగువు తగ్గటానికి బొటాక్స్ ఇంజెక్షన్లు మేలు చేస్తాయి. వీటితో కండరాల బిగువు తగ్గుతుంది. ఫిజియోథెరపీ చేయటం తేలికవుతుంది.

మెదడుకు బయటి నుంచి అయస్కాంత తరంగాలు పంపించే చికిత్స (ట్రాన్స్ క్రేనియల్ మ్యాగ్నెటిక్ స్టిమ్యులేషన్) కూడా వచ్చింది. ఇదీ ఎంతో మేలు చేస్తుంది.

**చాలావరకూ నివారించుకోవచ్చు** పక్షవాతం తీవ్ర సమస్యే అయినా 80% వరకూ నివారించుకోవచ్చు. రక్తపోటు అదుపులో ఉంచుకోవటం ముఖ్యం. హైబీపీ గలవారు క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలి. ఆహారంలో ఉప్పు తగ్గించుకోవాలి. మధుమేహం ఉన్నవారు గ్లూకోజును కచ్చితంగా నియంత్రణలో ఉంచుకోవాలి. పిండి పదార్థాలు తినటం తగ్గించాలి. విధిగా మందులు వాడాలి. అలాగే కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలి. వ్యాయామమూ కీలకమే.

పొగ తాగే అలవాటు మానెయ్యాలి. బరువు.. ముఖ్యంగా బొజ్జ పెరగకుండా చూసుకోవాలి. మద్యం జోలికి వెళ్లొద్దు. ఒకవేళ అలవాటుంటే పరిమితి పాటించాలి.

# చికున్‌గన్యా లక్షణాలు



అంత ప్రమాదకరమైంది కాదు. ప్రాణాంతకమైందీ కాదు. కానీ జ్వరం, ఒళ్లు, కీళ్లనొప్పులతో చికున్‌గన్యా తీవ్రంగా వేధిస్తుంది. అంగుళం కూడా కదల్లేనంతగా మనిషిని బంధించేస్తుంది. జ్వరం తగ్గినా నొప్పులు దీర్ఘకాలం కొనసాగుతూ వస్తాయి. చిత్రంగా ఈసారి గన్యా నుంచి కోలుకోవటానికి ఎక్కువ రోజులూ పడుతోంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లల్లో కీళ్లనొప్పులు దీర్ఘకాలం వెంటాడుతున్నాయి. చాలామంది నెల కన్నా ఎక్కువగా వీటితో బాధపడుతుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో గన్యా తీరుతెన్నుల గురించి తెలుసుకొని ఉండటం మంచిది.

అప్పుడెప్పుడో తీవ్రంగా విరుచుకుపడిన చికున్‌గన్యా ఇప్పుడు మరోసారి పంజా విసురుతోంది. తెలుగు రాష్ట్రాల్లో కొన్నిచోట్ల డెంగీ కన్నా ఎక్కువగా విజృంభిస్తోంది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరినీ చుట్టబెడుతోంది. ఈ జబ్బు ఆల్ఫావైరస్‌ల జాతికి చెందిన చికున్‌గన్యా వైరస్‌తో సంక్రమిస్తుంది. ప్రధానంగా ఈడిస్ ఈజిప్టై, ఈడిస్ ఆల్బోపిక్టస్ దోమల ద్వారా వ్యాపిస్తుంది. ఇన్‌ఫెక్షన్ గలవారిని కుట్టిన దోమ మరొకరిని కుట్టినప్పుడు వైరస్ ఇతరులకు సోకుతుంది. తొలిసారి ఈ జబ్బు 1952లో టాంజానియాలో బయట పడింది. అక్కడి భాషలో చికున్‌గన్యా అంటే ముందుకు వంగించేది అని అర్థం. తీవ్రమైన కీళ్లనొప్పులతో మనిషిని నిజంగానే ముందుకు వంగించేస్తుంది మరి.

**ఏంటీ లక్షణాలు?**

గన్యాలో ఉన్నట్టుండి, హఠాత్తుగా 102 డిగ్రీల కన్నా ఎక్కువ తీవ్రతతో జ్వరం వస్తుంది. అనంతరం తీవ్రమైన కీళ్లు, కండరాల నొప్పులు మొదలవుతాయి. చిన్న కీళ్లు ఎక్కువగా ప్రభావితం అవుతాయి. ప్రధానంగా చేతులు, మణికట్టు, కాళ్లు, మడమలు, భుజాల్లో నొప్పి ఉంటుంది. ఆ బాధ వర్ణనాతీతం. తీవ్ర జ్వరం, నొప్పులతో మనిషి అంగుళం కూడా కదల్లేడు. అడుగు తీసి అడుగు వేయటమే కష్టంగా ఉంటుంది. నొప్పులు ఉదయం పూట మరింత ఎక్కువగానూ ఉంటాయి. కొందరికి చర్మం మీద దద్దు, దురద కూడా ఉండొచ్చు. చాలామందిలో నల్లటి మచ్చలు వస్తాయి. ఇవి ముఖ్యంగా ముక్కు మీద కనిపిస్తుంటాయి. జ్వరం ఒకట్రెండు రోజుల్లో తగ్గుతుంది గానీ నొప్పులు ఎక్కువకాలం కొనసాగుతాయి. గన్యా వైరస్ గల దోమ కుట్టాక కొందరికి రెండు రోజుల్లోనే లక్షణాలు బయటపడొచ్చు. కొందరికి 12 రోజుల తర్వాత కనిపించొచ్చు.

**చికిత్స ఏంటి?** జ్వరం వచ్చిన తొలిరోజుల్లో డెంగీ, గన్యా ఒకేలా ఉంటాయి కాబట్టి నొప్పి మందులు వాడకపోవటమే మంచిది. పారాసిటమాల్ మాత్రలు వేసుకుంటే చాలు. గన్యా నిర్ధరణ అయ్యాక ఐబూప్రొఫెన్, డైక్లోఫెనాక్ వంటి ఎన్‌ఎస్‌ఏఐడీ రకం నొప్పి మందులు వాడుకోవచ్చు. ఒంట్లో నీటిశాతం తగ్గకుండా చూసుకోవటం ముఖ్యం. తగినంత నీరు, ద్రవాలు తీసుకోవాలి. బాగా విశ్రాంతి తీసుకోవాలి. నొప్పులు మరీ అంతగా వేధిస్తే ట్రెమడాల్ ఉపయోగపడుతుంది. వైరస్ వారం వరకూ రక్తంలో ఉంటుంది కాబట్టి రోగనిరోధక శక్తిని తగ్గించే స్టిరాయిడ్ల వంటి మందులేవీ ఇవ్వరు. కొందరిలో వారం, రెండు వారాలు దాటినా నొప్పులు తగ్గకపోవచ్చు. కొందరు ఏమాత్రం నడవలేరు, చక్రాల కుర్చీకే పరిమితం అవుతారు కూడా. ఇలాంటివారికి తక్కువ మోతాదు స్టిరాయిడ్లు, హైడ్రాక్సీక్లోరోక్విన్ సల్ఫేట్ ఉపశమనం కలిగిస్తాయి. కొందరికి గాబా పెంటిన్ వంటి మందులూ అవసరపడొచ్చు.

**ఎంత ప్రమాదకరం** గన్యా ప్రాణాంతకం కాదు గానీ దీర్ఘకాలం నొప్పులతో వేధిస్తుంది. వయసు బాగా మీద పడినవారికి, చిన్న పిల్లలకు లక్షణాలు, ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. వృద్ధుల్లో కొందరికి ఆరు నెలలు, కొన్ని ఏళ్ల వరకూ నొప్పులు ఉండొచ్చు. కీళ్లవాతం మాదిరిగానే ఉదయం లేవగానే కీళ్లు బిగుసుకుపోవటం, కీళ్ల వాపు కనిపిస్తాయి. అందుకే కొందరు దీన్ని కీళ్లవాతంగానూ పొరపడుతుంటారు. కీళ్లవాతం చాలావరకూ 20ల్లో, 30ల్లోనే బయటపడుతుంది. గన్యా ఎప్పుడైనా రావొచ్చు. ఇందులో తీవ్ర జ్వరంతోనే కీళ్ల నొప్పులు మొదలవుతాయి. కాబట్టి వీటిని తేలికగానే గుర్తించొచ్చు. చాలా చాలా అరుదుగా గుండె, మెదడు, కాలేయం, నాడీ వ్యవస్థలు ప్రభావితం కావొచ్చు.

**నిర్ధరణ ఎలా?** చాలావరకూ లక్షణాలతోనే గన్యాను గుర్తించొచ్చు. మొదటివారంలో పీసీఆర్ పరీక్షతో దీన్ని నిర్ధరిస్తారు. లక్షణాలు మొదలైన వారం తర్వాత అయితే ఐజీఎం యాంటీబాడీ పరీక్షతో నిర్ధరిస్తారు.

**వస్తే ఏం చేయాలి?** గన్యా నొప్పులకు మరీ ఎక్కువ వేడి కాపడం తగదు. దీంతో కీళ్ల వాపు మరింత ఎక్కువవుతుంది. ఫిజియోథెరపీ నెమ్మదిగా చేయాలి. ప్రత్యేకమైన ఆహార నియమాలేవీ అవసరం లేదు. వేళకు భోజనం చేయాలి. సమతులాహారం తినాలి. బొప్పాయి, కివీ పండ్లు వంటివేవీ గన్యాను తగ్గించవని గుర్తించాలి.

**ఒకసారి వస్తే మరోసారి వస్తుందా?** గన్యా వచ్చినవారికి జీవితాంతం దీన్ని ఎదుర్కొనే రోగనిరోధక శక్తి లభిస్తుంది. అందువల్ల ఒకరికి ఒకసారి వస్తే మరోసారి రాదు.

**టీకా ఉందా?** మనదేశంలో ఇంకా గన్యా టీకా లేదు. అమెరికాలో అందుబాటులో ఉంది. గన్యా ప్రబలంగా ఉండే దేశాలకు వెళ్లేవారికి అక్కడ దీన్ని ఇస్తున్నారు. మనదేశంలో భారత్ బయోటెక్ సంస్థ దీనికి టీకా అభివృద్ధి చేయటానికి పరిశోధనలు చేస్తోంది.

**నివారణ ఎలా?** దోమలు కుట్టకుండా చూసుకుంటే గన్యాను పూర్తిగా నివారించుకోవచ్చు. పొడవాటి చొక్కాలు, ప్యాంట్లు, సాక్సులు ధరించాలి. దోమలను తరిమే రిపలెంట్లు, లేపనాలు వాడుకోవాలి. మంచానికి దోమ తెర కట్టుకోవాలి. ఈ దోమలు మంచి నీటిలో పెరుగుతాయి కాబట్టి ఇంట్లో నీటిని నిల్వ చేసే పాత్రల మీద మూత పెట్టాలి. పూల కుండీలు, ఎయిర్ కూలర్లు, కొబ్బరి చిప్పల వంటి వాటిల్లో నీరు నిల్వ ఉండనీయొద్దు.

**డెంగీ, గన్యా ఒకటేనా?**

ప్రస్తుతం డెంగీ, గన్యా జ్వరాలు రెండూ విజృంభిస్తున్నాయి. కొన్ని లక్షణాలు పోలి ఉండటం వల్ల కొందరు గన్యాను డెంగీగానూ పొరపడుతుంటారు. ఇవి ఒకేరకం దోమలతో వ్యాపించినప్పటికీ రెండూ వేర్వేరే. గన్యా వచ్చిన తొలి రోజుల్లో తెల్ల రక్తకణాలు తగ్గుతాయి. డెంగీలో మాదిరిగా ప్లేట్‌లెట్లు తగ్గటం అరుదు. రక్తపోటు పడిపోవటం, ప్లాస్మా లీకవటం, రక్తస్రావం, షాక్‌లోకి వెళ్లటం వంటి తీవ్ర సమస్యలేవీ ఉండవు.

గన్యాలో కొందరికి దీర్ఘకాల నొప్పులతో పాటు మరికొందరిలో దిగులు, ఆందోళన వంటి మానసిక సమస్యలు తలెత్తొచ్చు.

# తరతరాలుగా పీడిస్తున్న పితృదోషాల వల్ల చెడు ప్రభావాలు

**పితృదోషాలు వివిధ రకాలు** పితృదోషాలు అనేక రూపాల్లో ఉంటుంది. పితృ దోషాలలో మూడు అత్యంత సాధారణ రకాలు ఉన్నాయి. మొదటిది చనిపోయిన పూర్వీకుడు తన సొంత కుటుంబాన్ని తిట్టినప్పుడు జరిగే చెడు. ఇది జరగవచ్చు ఎందుకంటే వారు తమ పనులను పూర్తి చేయలేదు లేదా వారి పనులను హృదయపూర్వకంగా చేయలేదు. రెండవది, బయటి వ్యక్తి పూర్వీకుడిని దూషించినప్పుడు మరియు కుటుంబాన్ని తిట్టినప్పుడు చేసిన హాని. మూడవది, మీరు మీ కుటుంబంలోని వృద్ధులను నిర్లక్ష్యం చేసి, వారికి ఆహారం లేదా నీరు లేకుండా చేసినప్పుడు.

**పితృస్వామ్యం వల్ల సమస్యలు**పితృత్వంతో బాధపడుతున్న వ్యక్తి తన పిల్లలకు సంబంధించిన అనేక సమస్యలను ఎదుర్కొంటారు. పిల్లలు శారీరక లేదా మానసిక వైకల్యాలు కలిగి ఉండవచ్చు. పుట్టిన మొదటి రోజు నుండే మీరు వివిధ వ్యాధులతో బాధపడుతున్న బిడ్డను మీరు చూసి ఉండవచ్చు. దీనికి కారణం పితృస్వామ్యం.

**కుటుంబంలో సమస్య** పితృత్వం ఎల్లప్పుడూ ఇంట్లో వివాదాస్పద వాతావరణానికి దారితీస్తుంది. చాలా చిన్న విషయాల విషయంలో భార్యాభర్తల మధ్య సమస్యలు తలెత్తుతాయి. వీటన్నింటికీ కారణం పితృస్వామ్యం. పితృత్వ సమస్యలు ఉన్నవారికి వారి వివాహంలో సమస్యలు ఉండవచ్చు. అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, అతను తన తండ్రి తప్పు కారణంగా సమయానికి వివాహం చేసుకోలేకపోతారు.

**రుణాలు మరియు వ్యాధులు** పితృదోషాలతో బాధపడే వ్యక్తులు తరచుగా అప్పుల్లో ఉంటారు. అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, వారు తమ అప్పులను తీర్చలేరు. పితృ దుర్మార్గం కారణంగా కుటుంబం ఎల్లప్పుడూ వ్యాధులతో చుట్టుముడుతుంది. తరచుగా కుటుంబం శారీరక మరియు ఆర్థిక సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది.

**పనిలో వైఫల్యం** ఒక కుటుంబం యొక్క ఆర్థిక స్థితి మెరుగుపడకపోతే మరియు వారు ఎల్లప్పుడూ పేదరికంతో చుట్టుముట్టబడితే, అది పితృస్వామ్య ప్రభావం కారణంగా ఉంటుంది. అలాంటి సందర్భాలలో, ఒక వ్యక్తి తాను చేసే ఏ పనిలోనూ విజయం సాధించలేకపోవచ్చు. ఒక కుటుంబం పితృ దోషం అనుభవిస్తే, కుటుంబంలోని వ్యక్తులు విముక్తి కావాలని కలలుకంటారు లేదా ఆహారం లేదా దుస్తులు అడిగే వారికి పూర్వీకుల పేరు మీద పంచాలని కలలు కంటారు.

**ఇతర దుష్ప్రభావాలు** ..కుటుంబంలో ఎవరైనా గాయపడితే ఊపిరితిత్తులు మరియు నరాల గాయాలు సంభవించవచ్చు

.. కుటుంబంలోని ఒకరిలో దీర్ఘకాలిక వ్యాధులు

..కుటుంబంలో పునరావృత గర్భస్రావం

.. పిల్లల పళ్ళు మరియు చిగుళ్ళు బలహీనపడటం

.. వివాహాలలో అనంతమైన ఆలస్యం

..పేదరికం మరియు కుటుంబంలో ఎల్లప్పుడూ సమస్యలు

.. జీవించడానికి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం

.. కుటుంబంలో తరచూ గొడవలు, వివాదాలు మరియు విభేదాలు



**పితృదోషాలు వదిలించుకోవడానికి** పూర్వీకుల శాపంలో అనేక దుర్మార్గాలు ఉంటే, వాటిని సరిచేయడానికి మార్గాలు ఉన్నాయి. 15 రోజుల ధ్యానంలో బ్రాహ్మణులకు ఆహారం మరియు నీరు ఇవ్వడం ఉత్తమ పరిష్కారం. ఈ సమయంలో, మన పూర్వీకుల ఆత్మలు ప్రార్థనా స్థలాలను సందర్శిస్తాయి. చనిపోయిన పూర్వీకుల పిల్లలు ఈ సమయంలో తప్పనిసరిగా కర్మలు చేయాలి మరియు వారి కోసం పిండం సమర్పించాలి. అదనంగా, మరణించిన పూర్వీకుల మరణం రోజున బ్రాహ్మణులకు ఆహారం ఇవ్వాలి.

**పితృత్వాన్ని నివారించడానికి పరిష్కారాలు**

పితృస్వామ్యాన్ని నివారించడానికి మీరు చేయగల కొన్ని పరిష్కారాలు ఇక్కడ ఉన్నాయి:

..15 రోజులలో మరియు పితృ దృష్టిలో అమావాస్యలలో పూర్వీకులకు ఆహారాన్ని అందించాలి.

.. బియ్యాన్ని మెత్తగా చేసి ఆవులకు గుళికలుగా ఇవ్వండి

.. విష్ణువును ఆరాధించండి

..పూర్వీకుల కోరికలను నెరవేర్చడానికి వారు అసంపూర్తిగా ఉంచిన పనులను పూర్తి చేయండి

.. ప్రతి అమావాస్య రోజున ఒకేసారి బ్రాహ్మణులకు ఆహారం సిద్ధం చేయడానికి వస్తువులు మరియు డబ్బు ఇవ్వండి. మీరు గోధుమ పిండి, కూరగాయలు (ఉల్లిపాయలు మరియు వెల్లుల్లి మినహా), నెయ్యి, చక్కెర, ఉప్పు మరియు సుగంధ ద్రవ్యాలను దానం చేయవచ్చు.

..మీ పూర్వీకులు మరియు తల్లిదండ్రుల ఆశీర్వాదంతో మాత్రమే కుటుంబంలో ఏదైనా ఆచారాలను ప్రారంభించండి.

ఇతర పరిష్కారాలు

.. ఏదైనా పనిని చేపట్టడానికి లేదా ప్రారంభించడానికి ముందు పూర్వీకులను ధ్యానించండి.

.. అమావాస్య సమయంలో కాకులు మరియు చీమలకు ఆహారం ఇవ్వండి.

.. అమావాస్య సమయంలో పూర్వీకుల ఫోటోల ముందు దీపం వెలిగించండి.

..మీ పూర్వీకుల ఫోటోలను దక్షిణం వైపు ఉంచి, ఆ దిశగా వారిని ప్రార్థిస్తూ ఉండండి.

.. ప్రతిరోజూ చెట్టు కింద నీరు పెట్టండి. ఇది సాధ్యం కాకపోతే, ప్రతి ఆదివారం ఈ ఆచారాన్ని నిర్వహించండి.

..ప్రతి శనివారం చెట్టు కింద దీపం వెలిగించండి.

అన్ని అమావాస్య మరియు పౌర్ణమి రోజులలో ఏదైనా దేవాలయం లేదా ఇతర ప్రార్థనా స్థలాన్ని సందర్శించండి ఆహార పదార్థాలను దానం చేయండి.

## ఎకనామిక్స్ విభాగంలో శ్రీరామ్ నరేంద్రకు డాక్టరేట్



**విజయవాడ, (పీఐబీ):** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఎకనామిక్స్ విభాగంలో "ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాలో హస్తకళల ఆర్థిక విశ్లేషణ" అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించిన డాక్టర్ వి. శ్రీరామ్ నరేంద్రకు వర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పరిశోధన విభాగపు కోఆర్డినేటర్ డాక్టర్ పి సుధాకర్ తెలిపారు.

పరిశోధన పర్యవేక్షకులుగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆర్థికశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ కడిమి మధుబాబు వ్యవహరించారని చెప్పారు.

వి. శ్రీరామ్ నరేంద్ర చేపట్టిన అధ్యయనంలో హస్తకళల రంగంలో ఆర్థిక అవకాశాల వివరణాత్మక విశ్లేషణ,,- కళాకారుల ఎదుర్కొంటున్న సవాళ్ల గుర్తింపు,- కృష్ణా జిల్లాలో హస్తకళల ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల అంచనా. తదితర అంశాలపై ప్రయోజనకరమైన ఫలితాలను అందించారు.

అలాగే కోవిడ్-19 మహమ్మారి హస్తకళల రంగంపై చూపిన ప్రభావాన్ని కూడా ఈ పరిశోధనలో విశ్లేషించారు. లాక్‌డౌన్ కారణంగా హస్తకళా కార్మికుల ఆదాయం, ఉపాధి అవకాశాలు తగ్గడం, మార్కెట్ డిమాండ్ పడిపోవడం వంటి అంశాలపై వివరణాత్మక అధ్యయనం చేశారు

ఈ సందర్భంగా ఎకనామిక్స్ విభాగ అధ్యాపకులు, పరిశోధకులు శ్రీరామ్ నరేంద్రను అభినందించారు.

# పి.ఎం. శ్రీ పథకానికి 19 పాఠశాలల ఎంపిక

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పిఎం ఎస్ హెచ్ ఆర్ ఐ - పిఎం శ్రీ) పథకానికి జిల్లా నుండి 19 పాఠశాలలు ఎంపిక అయినట్లు జిల్లా కలెక్టరు ఏ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం నిర్వహించిన పత్రికా విలేఖరుల సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పి ఎం శ్రీ పథకానికి జిల్లా నుండి 19 పాఠశాలలు అర్హత సాధించాయని, అందులో 2 ప్రాథమిక పాఠశాలలు, 17 ఉన్నత పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ఈ పాఠశాలలలో జాతీయ విద్యా విధానం అమలులో ఉంటుందన్నారు. ఈ పథకం అయిదు సంవత్సరాల వ్యవధిలో 2022-23 నుండి 2026-27 వరకు అయిదు సంవత్సరాలు అమలు జరుగుతుందని తెలిపారు. 19 పాఠశాలలలో మౌళిక సదుపాయాలు కల్పనకు గాను ఈ పథకం ద్వారా అవసరమైన నిదులను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా అందజేసే నిధులతో పాఠశాలలలో ప్రయోగశాలలు, విద్యార్ధులకు అవసరమైన సాంకేతిక సాధనాలు సమకూర్చుకోవడం, డిజిటల్ పద్దతిలో బోధన తదితర సౌకర్యాలు కల్పించుకోవచ్చునని తెలిపారు. ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. పి ఎం సిరి పాఠశాలలో ఇప్పటికే వెబ్ సైట్లు, సోషల్ మీడియా ప్లాట్ ఫాం లు ఏర్పాటు చేశామని చెప్పారు. పీఎం శ్రీ పథకం క్రింద 14 పాఠశాలలకు క్రీడ మైదానాలకు, ఐదు పాఠశాలకు అటల్ టింకరింగ్ లాబ్ లకు నిధులు మంజూరయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పాఠశాలల ప్రాంగణాలను పర్యావరణానికి అనుకూలంగా గ్రీన్ స్కూల్స్ గా మార్చడం జరుగుతుందని, పాఠశాలలలో ఉపాధ్యాయులు, విద్యార్ధులు కలిసి సేంద్రీయ విధానంలో కూరగాయలు, ఆకుకూరలు పండించడం, సోలారు ప్యానెళ్లు, ఎల్ ఇ డి లైట్లు ఏర్పాటు, ప్లాస్టిక్ రహితం గా తీర్చిదిద్దడం, వేస్ట్ మేనేజ్మెంట్, వ్యర్ధాల నిర్వహణ వంటివి చేయడం జరుగుతుందని, పర్యావరణ పరిరక్షణకు



సంబంధించి సాంప్రదాయ విధానాలను విద్యార్ధులకు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించుటకు పకృతి, పర్యావరణం పట్ల ఆసక్తి, అవగాహన కల్పించుటకు మనబడి మనతోట కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందని జిల్లాకలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో గల 1594 పాఠశాలలలో భూమి అందుబాటులో గల 1272 పాఠశాలలలో ఈ పథకం ద్వారా కూరగాయలు, ఆకుకూరలు పెంచడం జరుగుతుందని తెలిపారు. అందుకు అవసరమైన 10 రకాల కూరగాయలు, 5 రకాల ఆకుకూరల విత్తనాలు గల కిట్లను పాఠశాలలకు అందించడం జరిగిందని తెలిపారు. మన బడి మన తోట నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 149 ఉపాధ్యాయులకు జట్టు ట్రస్టు ద్వారా శిక్షణ అందించడం జరిగిందని జిల్లా కలెక్టర తెలిపారు. మన బడి మన తోట ద్వారా పండించిన కూరగాయలు, ఆకుకూరలు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బోజన పథకంలో వినియోగించడం జరుగుతుందని తెలిపారు. బంగారు భవిత కార్యక్రమం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, విద్యాప్రమాణాలకు సంబంధించి పూర్తి సమాచారంతో రిపోర్టులను రూపొందించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు. అందులో విద్యార్థుల విద్యకు సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్టుతో పాటు, వారి ఆరోగ్యానికి సంబంధించిన వివరాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ప్రతినెల రక్తహీనతకు సంబంధించిన పరీక్షలు నిర్వహించిన వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. మై స్కూలు మై ప్రైడ్ ప్లస్ కార్యక్రమం ద్వారా ఉత్తీర్ణత శాతం పెంచడంతో పాటు, విద్యాప్రమాణాలు పెంచే విధంగా విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గార పగడాలమ్మ, పిఎంయు నోడల్ అధికారి పున్నపు లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సేవా పథకం దినోత్సవం




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జాతీయ సేవ పథకము దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పార్వతీపురంలో యూనిట్ వన్ ,టూ, త్రీ, ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ జె. రామారావు ఎన్ఎస్ఎస్ ఆవశ్యకత గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు అదేవిధంగా ఎన్ఎస్ఎస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్‌పిఓలు తేర్లి. రవికుమార్, డి . తవిటి నాయుడు, ఎస్. శ్రీనివాసరావు అధ్యాపకులు సత్యనారాయణ, లక్ష్మణరావు, రామకృష్ణ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అక్టోబర్ 1వ తేదీన తిరుమలకు పవన్ కళ్యాన్

**అమరావతి:** 1వ తేదీన అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

2వ తేదీన శ్రీ వేంకటేశ్వర స్వామిని వారిని దర్శించుకొని ప్రాయశ్చిత్త దీక్ష విరమణ

3వ తేదీన తిరుపతిలో వారాహి సభ

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షను తిరుమలలో అక్టోబర్ 2వ తేదీన విరమిస్తారు. ఇందులో భాగంగా అక్టోబర్ 1వ తేదీన తిరుపతికి చేరుకొని అలిపిరి మెట్ల మార్గం ద్వారా నడుచుకొంటూ తిరుమలకు చేరుకుంటారు. 2వ తేదీ ఉదయం స్వామివారిని దర్శించుకొంటారు. అనంతరం ప్రాయశ్చిత్త దీక్షను విరమిస్తారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్ర ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించి అపవిత్రం చేసిన విషయం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన సంగతి విదితమే. సోమవారానికి దీక్ష రెండో రోజుకు చేరుకుంది. 11 రోజుల దీక్షను తిరుమల ఏడుకొండల స్వామిని దర్శించుకొని విరమిస్తారు.

2వ తేదీన తిరుమల కొండపై ఉంటారు. 3వ తేదీన తిరుపతిలో వారాహి సభను నిర్వహించాలని పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారు.

## అందరూ తెలుసుకోవలసిన విషయాలు?

ప్రాచీన ప్రదేశాలు - ఆధునిక నామధేయాలు

భాగవతం, మహాభారతం

1. మహావిష్ణువు గజేంద్రున్ని మొసలి బారి నుంచి రక్షించిన స్థలం - **దేవ్ ధాం,నేపాల్.**
2. నృసింహస్వామి హిరణ్యకశిపుని వధించిన స్థలం - **అహెూబిలం,ఆంధ్రప్రదేశ్.**
3. జమదగ్ని మహర్షి ఆశ్రమం - **జమానియా, ఉత్తర్ ప్రదేశ్.**
4. మహీష్మతి (కార్తవీర్యార్జునుని రాజధాని) - **మహేశ్వర్,మధ్యప్రదేశ్**
5. శమంత పంచకం (పరశురాముడు ఇరవైయొక్క మార్లు క్షత్రియులపై దండెత్తి వారి రక్తంతో 5 మడుగులు నెలకొల్పిన చోటు) మరియు దుర్యోధనుని చంపిన చోటు- **కురుక్షేత్ర, హర్యానా**
6. పరశురామక్షేత్రం (పరశురాముడు తన గొడ్డలిని సముద్రంలోకి విసిరి,సముద్రజలాలను వెనక్కి పంపి తనకోసం నేలను సృష్టించుకొన్న ప్రాంతం) - **కేరళ,కర్ణాటక,మహారాష్ట్ర సముద్రతీర ప్రాంతం**
7. మహేంద్ర పర్వతం (పరశురాముడు తపస్సు చేసిన స్థలం) - **పశ్చిమ ఒరిస్సా**
8. నిషాద రాజ్యం (నల మహారాజు రాజ్యం) - **గ్వాలియర్ జిల్లా,మధ్యప్రదేశ్**
9. వ్యాస మహర్షి పుట్టిన స్థలం- **ధమౌలి, నేపాల్**
10. నైమిశారణ్యం (వ్యాస మహర్షి తన శిష్యులకు వేదాలు,పురాణాలు బోధించిన ప్రాంతం) - **సీతాపూర్ జిల్లా, ఉత్తర్ ప్రదేశ్**
11. వ్యాస మహర్షి చెబుతుండగా, విఘ్నేశ్వరుడు మహాభారతం వ్రాసిన చోటు- **మన గ్రామం, ఉత్తరాంచల్**
12. ప్రతిష్టానపురం (పురూరవుని రాజధాని) - **ఝూన్సి,అలహాబాద్.**
13. సాళ్వ రాజ్యం(సావిత్రీ,సత్యవంతుల కథలో సత్యవంతుని రాజ్యం)-**కురుక్షేత్ర దగ్గర.**
14. హస్తినాపురం (కౌరవుల రాజధాని) - **హస్తినాపూర్, ఉత్తర్ ప్రదేశ్.**
15. మధుపురం / మధువనం (కంసుని రాజధాని) - **మధుర, ఉత్తర్ ప్రదేశ్.**
16. వ్రేపల్లె / గోకులం - **గోకుల్, మధుర దగ్గర.**
17. కుంతిపురి (పాండురాజు మొదటి భార్య కుంతిదేవి పుట్టినిల్లు) - **గ్వాలియర్.**
18. మద్ర దేశం (పాండురాజు రెండో భార్య మాద్రి పుట్టినిల్లు) - **పంజాబ్ ప్రావిన్స్, పాకిస్తాన్.**
19. ద్రోణనగరి (ద్రోణుడు నివసించిన ప్రాంతం)- **డెహ్రాడూన్.**
20. గురుగ్రామం (కురుపాండవులు విద్యాభ్యాసం చేసిన చోటు) - **గురుగావ్, హర్యానా.**
21. కర్ణుడు పరిపాలించిన అంగ రాజ్యం - కాబుల్ **(అఫ్ఘనిస్తాన్).**
22. పాండవుల లాక్షగృహ దహనం- వర్నాల్, హస్తినాపూర్.
23. కాలయవనుడు ముచికుందుని కోపాగ్ని జ్వాలలకు భస్మమైన స్థలం - **గిర్నార్, గుజరాత్.**
24. శ్రీకృష్ణ, బలరాముల ద్వారకా నగరం - **ద్వారక,గుజరాత్.**
25. హిడింబవనం (హిడింబాసురుడిని భీముడు చంపిన చోటు) - **జలాన్ జిల్లా, ఉత్తర్ ప్రదేశ్.**
26. విదర్భ (దమయంతి, రుక్మిణిదేవి తండ్రులు యేలిన రాజ్యం) - **విదర్భ, మహారాష్ట్ర**
27. కుండినపుర (రుక్మిణిదేవి జన్మస్థలం) - **కుండినపుర, మహారాష్ట్ర**
28. చేది రాజ్యం (శిశుపాలుడు ఏలిన రాజ్యం) - **బుందేల్ ఖండ్, మధ్యప్రదేశ్.**
29. కారుష రాజ్యం (దంతవక్రుడు ఏలిన రాజ్యం) - దాతియ జిల్లా, మధ్యప్రదేశ్.
30. ఖాండవప్రస్థం / ఇంద్రప్రస్థం (పాండవుల రాజధాని) - **ఇంద్రప్రస్థ, ఢిల్లీ దగ్గర.**
31. కుచేలుడు నివసించిన చోటు - **పోర్ బందర్, గుజరాత్.**
32. పాంచాల దేశం (ద్రుపద మహారాజు రాజ్యం) - **ఎటాహ్, సహజహంపూర్, ఫారుఖాబాద్ ప్రాంతాలు, ఉత్తర్ ప్రదేశ్.**
33. కంప్లి (ద్రౌపది పుట్టినిల్లు,మత్స్యయంత్ర బేధన స్థలం) - **కంపిల్, ఉత్తర్.**
34. జరాసంధుని భీముడు చంపిన చోటు - **జరాసంధ్ కీ అఖరా / రణ్ భూమి, బీహార్.**
35. కామ్యక వనం,ద్వైత్య వనం (పాండవులు అరణ్య వాసం చేసిన ప్రాంతాలు) - **పశ్చిమ హర్యానా.**
36. మత్స్య దేశం (విరాట మహారాజు రాజ్యం) - **ఆల్వార్,గురుగావ్ నుంచి జైపూర్ వరకు వున్న ప్రాంతం, రాజస్థాన్.**
37. విరాటనగరం (పాండవులు అజ్ఞాత వాసం చేసిన స్థలం) - **విరాట్ నగర్,రాజస్థాన్**
38. శోణపురం (బాణాసురుడి రాజధాని) - **సోనిత్ పూర్, అస్సాం.**
39. ప్రాగ్జ్యోతిష్యం (నరకాసురుని రాజధాని) - **తేజ్ పూర్, అస్సాం.**
40. నిర్యాణానికి ముందు శ్రీకృష్ణుడు బోయవాని వేటుకి గురైన స్థలం - **ప్రభాస తీర్థం, సోంనాథ్, గుజరాత్.**
41. జనమేజయుడు సర్పయాగం చేసిన స్థలం - **పర్హాం,ఉత్తర్ ప్రదేశ్.**
42. కపిలవస్తు (బుద్ధుని జన్మస్థలం)- **నేపాల్ లోని తిలార్కోట్.**
43. బుద్ధునికి జ్ఞానోదయం అయిన స్థలం- **బోధ్ గయ, బీహార్.**
44. గౌతమ బుద్ధుడు పరినిర్యాణం చెందిన చోటు- **కుశినగర్, ఉత్తర్ ప్రదేశ్.**

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. పట్టణంలో గల కొత్తవలస కొత్త పోలమ్మ పురపాలక ఉన్నత పాఠశాలలో ఆర్ ఎం ఎస్ ఏ నిధులు రూ. 40.20 లక్షలతో నిర్మించిన అదనపు నూతన భవనాన్ని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధి జరగాలంటే అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో విద్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని అన్నారు. విద్యార్ధులు బాగా చదువుకొని మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, జిల్లా విద్యాశాఖ అధికారి జి. పగడాలమ్మ, మున్సిపల్ కమిషనర్ కే.శ్రీనివాసరావు, టిడిపి నాయకులు



గొట్టపు వెంకటనాయుడు,8వ వార్డు కౌన్సిలర్ కోరాడ నారాయణరావు, స్కూల్ కమిటీ చైర్మన్ శెట్టి నీలిమ, ప్రజానాట్ ఉపాధ్యాయులు వై. అప్పలనాయుడు, సమగ్ర శిక్ష ఇంజనీరింగ్ విభాగం అధికారులు, స్కూల్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో ఈ నెల 27 న అంతర కళాశాలల ప్రతిభా పోటీలు- ప్రతిభ 2024



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులలో భావవ్యక్తీకరణ కౌశలాలని, ప్రతిభా పాటవాలని ప్రోత్సహించే దిశలో సెయింట్ జోసెఫ్ మహిళాకళాశాల ద్వితీయ భాషా విభాగం గత రెండేళ్లుగా అంతరకళాశాలల ప్రతిభా పోటీలని నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ డా.సిస్టర్ షైజీ,ద్వితీయ భాషా విభాగ అధ్యక్షులు డా. పి. కె. జయలక్ష్మి తెలిపారు. కళాశాల విద్యార్థినులతోపాటు విశాఖపట్నంలోని అనేక డిగ్రీ కళాశాలల విద్యార్థులు కూడా ఈ పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. వక్తృత్వం, చిత్రలేఖనం,గీతాలాపన, వ్యాసరచన, కథా వాచనం , స్టాండప్ కామెడీ పోటీలు తెలుగు, సంస్కృత, హిందీ, ఆంగ్ల మాధ్యమాల్లో నిర్వహిస్తామని తెలిపారు. విజేతలకి జ్ఞాపికలు, ప్రమాణ పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ ప్రతిభ పోస్టర్ని ఆవిష్కరించారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుండి పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. పి. కె. జయలక్ష్మి,డా.నిర్మల, డా. దీప్తి, డా.కోటేశ్వరావ్ , సిస్టర్ మేరీ ఆంజలే, విద్యార్థినులు పాల్గొన్నారు.

## చైర్మన్లను నియమించిన కార్పోరేషన్లు ఇవే..

1 వక్ఫ్ బోర్డు - **అబ్దుల్ అజీజ్**
2 స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ - **అనిమిని రవినాయుడు**
3 ఏపీ హౌసింగ్ బోర్డ్ - **బత్తుల తాత్యబాబు**
4 ఏపీ షెడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక సహకారం - **బొరగం శ్రీనివాసులు**
5 ఏపీ మారిటైమ్ బోర్డ్ - **దామచర్ల సత్య**
6 ఎస్ఈఈడీపీ (ఏపీలో ఉపాధి కల్పన & ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ కోసం సొసైటీ) - **దీపక్ రెడ్డి**
7. 20 పాయింట్ ఫార్ములా - **లంకా దినకర్ (బీజేపీ)**
8. ఏపీ మార్క్‌ఫెడ్ - **కర్రోతు బంగార్రాజు**
9 ఏపీ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - **మన్నె సుబ్బారెడ్డి**
10 ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ APIIC - **మంతెన రామరాజు**
11 ఏపీ పద్మశాలి సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ - **నందం అబద్దయ్య**
12 ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ - **నూకసాని బాలాజీ**
13 ఏపీఎస్ఆర్టీసీ-చైర్మన్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ - **కొనకళ్ల నారాయణ, పిఎస్ మునిరత్నం**
14 ఏపీ అర్బన్ ఫైనాన్స్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ - **పీలా గోవింద సత్యనారాయణ**
15 లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ - **పిల్లి మాణిక్యాల రావు**
16 ఏపీ రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి - **పీతల సుజాత**
17 ఏపీ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ - **తమ్మిరెడ్డి శివశంకర్(జనసేన)**
18 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ - **తోట మెహర్ సుధీర్( జనసేన)**
19 ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ **వజ్జా బాబురావు**
20 ఏపీ టౌన్‌షిప్ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ ఏపీటిడ్కో - **వేములపాటి అజయ్‌కుమార్ (జనసేన)**

## యువరాజ్ సింగ్ ఫౌండేషన్ (యూవీకాన్) ద్వారా సెయింట్ జోసెఫ్స్‌లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం" "యువికాన్"



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వస్థ మహిళ, స్వస్థ భారత్" రొమ్ము క్యాన్సర్ అవగాహన స్క్రీనింగ్ ప్రాజెక్ట్ కార్యక్రమం", సెయింట్ జోసెఫ్ కళాశాల లో నిర్వహించారని ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ తెలిపారు.

YouWeCan యువికాన్ ఫౌండేషన్ (యువరాజ్ సింగ్ ఫౌండేషన్) అనేది క్రికెటర్ మరియు క్యాన్సర్ సర్వైవర్ యువరాజ్ సింగ్ చేత స్థాపించబడిన లాభాపేక్షలేని సంస్థ.ఇది దేశవ్యాప్తంగా క్యాన్సర్ నియంత్రణ మరియు అవగాహనకు కట్టుబడి ఉంది.

వారు సెయింట్ జోసెఫ్ కళాశాలలో మహిళల కోసం బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం తో పాటు బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును 80 మంది కినిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమానికి క్లస్టర్ కోఆర్డినేటర్లు డా. పి. మాధురి,డాక్టర్ టి.డి.సాయి చరిత, డి.తేజస్వి రిసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరించారని డా. అరుణాదేవి తెలిపారు.

## భారతదేశంలో మొట్టమొదటి ఇంటెలిజెంట్ సియువి, ఎంజి విండ్సర్, ఐఎన్ఆర్ 13,49,800 (ఎక్స్-షోరూమ్)వద్ద ప్రారంభమవుతుంది

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా ఇటీవల విడుదల చేసిన ఎంజి విండ్సర్ ధరలను ఐఎన్ఆర్ 13,49,800 (ఎక్స్-షోరూమ్) వద్ద ప్రకటించింది. భారతదేశపు 1వ ఇంటెలిజెంట్ సియువి సెడాన్ సౌలభ్యాన్ని మరియు ఎస్‌యువి, యొక్క విస్తీర్ణాన్ని మిళితం చేసి వినియోగదారులకు విలాసవంతమైన బిజినెస్-క్లాస్ అనుభవాన్ని అందిస్తుంది.



సియువి, అత్యాధునిక ఏరోడైనమిక్ డిజైన్, విశాలమైన మరియు విలాస వంతమైన ఇంటీరియర్స్, భరోసాతో కూడిన భద్రత, స్మార్ట్ కనెక్టివిటీ, డ్రైవింగ్ సౌకర్యం మరియు అనేక హైటెక్ ఫీచర్లను కలిగివుంది. అదనంగా, మొదటి యజమానికి బ్యాటరీ పై జీవిత కాల వారంటీ, మూడు సంవత్సరాల తర్వాత 60% బైబ్యాక్ హామీ మరియు ఎంజి యాప్ ద్వారా హెచ్‌యుబిని ఉపయోగించి పబ్లిక్ ఛార్జర్‌లలో ఒక సంవత్సరం ఉచిత ఛార్జింగ్ వంటి వివిధ ఆఫర్ల ద్వారా కస్టమర్‌లకు పూర్తి మనశ్శాంతికి హామీ ఇస్తున్నారు. విండ్సర్ నాలుగు రంగుల ఎంపికలు: స్టార్‌బర్స్ట్ బ్లాక్, పర్ల్ వైట్, క్లే బీజ్ మరియు టర్కోయిస్ గ్రీన్‌లలో అందుబాటులో ఉంటుంది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, మిస్టర్ సతీందర్ సింగ్ బజ్వా, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్, జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా ఇలా అన్నారు, "ఎంజి Windsor దాని ఆకర్షణీయమైన ప్యాకేజింగ్ మరియు ధర ద్వారా ప్రజలను ఎలక్ట్రిక్ వాహనాల జీవనశైలికి మారేలా ప్రోత్సహిస్తుంది. ఇది ఎలక్ట్రిక్ కార్లను కొనుగోలు చేయడానికి మరింత మంది వినియోగదారులను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ అనుకూల భవిష్యత్తుకు మారడాన్ని వేగవంతం చేస్తుందనడంలో మాకు ఎటువంటి సందేహం లేదు."

## 28 వార్డులో స్వచ్ఛత హైసేవ క్యాంపెయిన్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక 28 వార్డు లో స్వచ్ఛత హైసేవ క్యాంపెనింగ్ 28 వార్డు రామ్ నగర్ ఏరియాలో మరియు నెహ్రూ నగర్ పలు వీధుల్లో వార్డు సచివాల సిబ్బంది మరియు సాని ట రీ ఇన్స్పెక్టర్ సురేష వార్డు సానిటరీమేస్త్రి సూపర్వైజర్లు జిల్లాతెలుగుదేశం నాయకులు పార్టీ అధికార ప్రతినిధి నక్క కనకరాజు ఉరుకుటి పైడిరాజు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనర్హుల పెన్షన్లు తొలగించాలి: సీఎం చంద్రబాబు



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** వైద్యుల నుంచి తప్పుడు సర్టిఫికెట్లతో కొంత మంది దివ్యాంగుల పేరుతో పెన్షన్లు తీసుకోవడాన్ని అరికట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రత్యేకంగా గ్రామ సభలు పెట్టి అర్హులకు పెన్షన్లు ఇవ్వడంతో పాటు, అనర్హులను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అనర్హులు స్వచ్ఛందంగా తమ పెన్షన్లను వదులుకోవాలని సీఎం సున్నితంగా హెచ్చరించారు.

## అసాంఘీక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి 428 కేసులు నమోదు చేసిన పోలీసు అధికారులు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్., ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది సెప్టెంబర్ 23 న మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.

బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 41 కేసులు నమోదు చేశారు.

హెల్మెట్ రక్షణ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారుల పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 298 కేసులు నమోదు చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మందిపై కేసులు నమోదు చేశారు.

ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 428 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.1,17,830/- లు విధించారు.

జిల్లా పోలీసులు రైడ్ చేసి, 4 కేసులు నమోదు చేసి, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని, 4 లీటర్ల మద్యం, 7 లీటర్ల నాటుసారా ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.

జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపిఎస్ ఆదేశాలతో మాదక ద్రవ్యాల నియంత్రణకు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, యువత అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొనకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సైబర్ క్రైమ్స్ గూర్చి పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, సైబర్ క్రైమ్స్ బాధితులు లిసంబంధిత బ్యాంకులకు లేదా 1930 వెనువెంటనే ఫిర్యాదు చేయాలని మరియు cybercrime.gov.in ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## ప్రపంచ నదుల దినోత్సవం సందర్భంగా బీచ్ లో రివర్ క్లీనింగ్ డ్రైవ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ నదుల దినోత్సవం సందర్భంగా, సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఫర్ ఉమెన్ (A) 2(A) గర్ల్స్ బెటాలియన్ NCC 24-09-2024 ఉదయం 7:00 గంటల నుండి విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో రివర్ క్లీనింగ్ డ్రైవ్‌ను విజయవంతంగా నిర్వహించింది. నదులు మరియు ఇతర జలమార్గాల ప్రాముఖ్యతను గుర్తించడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా జలమార్గాలకు ప్రమాదం కలిగించే ముప్పుల గురించి అవగాహన పెంచడానికి మరియు వ్యాప్తి చేయడానికి కేర్ టేకింగ్ ఆఫీసర్- కె ప్రద్వీలాతో పాటు మొత్తం 50 మంది క్యాడెట్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థిరమైన అభివృద్ధి కోసం అన్ని జలమార్గాల స్టీవార్డ్‌లను మెరుగుపరుస్తామని క్యాడెట్‌లు ప్రతిజ్ఞ చేశారు.

# యువత ఉన్నత లక్ష్యాలు సాధించాలి




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ మరియు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఐటిడిఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హత కలిగి ఉద్యోగావకాశలు లేక ఇబ్బంది పడుతున్న యువతకు ఇదొక మంచి కార్యక్రమమని అన్నారు. యువత ఎప్పుడూ చిన్న చిన్న లక్ష్యాలను కాకుండా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా కృషి చేయాలన్నారు. పాలిటెక్నిక్,ఇంటర్,డిగ్రీ చదివిన వారు పెద్ద పెద్ద కంపెనిలలో ఉద్యోగాలు సాధించాలని ఆశించారు. బిఇడి, టిటిసి చేసినవాళ్లు డిఎస్సి రాసి టీచర్ ఉద్యోగాలు సాధించాలని కలెక్టర్ అన్నారు. త్వరలో జిల్లాలో సుమారు రెండు వందల మందికి డి ఎస్ సి కోచింగ్ కూడా మొదలు పెడతామని పేర్కొన్నారు. దేహదారుఢ్యం ఉన్న యువత ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ లలో చాలా మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. పార్వతీపురం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఏదో ఒక సందర్భంలో ఆర్మీ సెలక్షన్ జరుగుతాయని అందులో సెలక్ట్ అయితే జీవితం సెటిల్ అయిపోతుందన్నారు. ఫిజికల్ టెస్ట్ లో సెలక్ట్ అయితే రాత పరీక్షలో ఉద్యోగం సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్మీ సెలక్షన్ కి వెళ్లే అభ్యర్థులు ఫిజికల్ టెస్ట్ లో సెలెక్ట్ అయితే వారి కోసం అవసరమైతే రాత టెస్ట్ కి కోచింగ్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. పోలీస్ కానిస్టేబుల్ సెలక్షన్ లకు కూడా వెళ్లాలని కలెక్టర్ అభ్యర్థులకు సూచించారు.

అమెజాన్, విప్రో లాంటి పెద్ద కంపెనీలు కూడా మంచి జీతంతో అవకాశాలు కల్పిస్తున్నాయని కలెక్టర్ వివరించారు. ఆర్.ఆర్.బి, బ్యాంక్ టెస్ట్ లు రాసే వారికోసం అభ్యర్థులు కోరితే కోచింగ్ ఇప్పిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలపై అవగాహనా కల్పించాలని అభ్యర్థి కోరగా, తప్పకుండా కల్పిస్తామన్నారు. జాబ్ మేళాకు వచ్చిన మహిళలకు మంచి ఉద్యోగావకాశాలు ఉన్నాయన్నారు. మెడికల్ ఫీల్డ్ లో ల్యాబ్ టెక్నీషియన్స్, నర్సింగ్ వంటి ఉద్యోగాలలో భద్రత ఉంటుందని, అగ్రికల్చర్ లో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కలెక్టర్ సూచించారు. హోటల్ మేనేజ్మెంట్, బ్యూటీషియన్ లలో కూడా అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో జరుగుతున్న స్వచ్ఛతా హీ సేవా, స్వర్ణాంధ్రప్రదేశ్ లో ప్రతీ ఒక్కరు భాగ్యస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర మాట్లాడుతూ యువతకు ప్రభుత్వం అనేక అవకాశాలను కల్పిస్తుందన్నారు. పట్టుదల, శ్రమ, కృషి ఉంటే సాధ్యం కానిది ఏది లేదని ఆయన పేర్కొన్నారు. యువత గొప్ప విజయాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ జాబ్ మేళాలో అరబిందో ఫార్మసీ, అవంతి ఫీడ్స్ లిమిటెడ్, జియంఆర్ సెక్యూరిటీ సర్వీసెస్ కంపినీలు పాల్గొన్నారు. మొత్తం 543 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. 95 మంది ఎంపిక కాగా అందులో అవంతి ఫీడ్స్ లిమిటెడ్ కు 65, జియంఆర్ సెక్యూరిటీ సర్వీసెస్ కి 30 మంది ఎంపిక అయ్యారు. అరబిందో ఫార్మసీ మలి విడత ఎంపిక కార్యక్రమం చేపట్టనుంది. ఈ సందర్భంగా శాసన సభ్యులు విజయ చంద్ర, ప్రాజెక్ట్ ఆఫీసర్ అశుతోష్ శ్రీవాస్తవ ఎంపిక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు అశుతోష్ శ్రీ వాస్తవ, స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి కె. సాయి కృష్ణ చైతన్య, ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఏ మురళీ, ఐటిడిఎ, నైపుణ్య అభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణలో ఐఎండీ, తుఫాను కేంద్రం సేవలు ఎనలేనివి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రమాదాల నివారణలో... ప్రజలను అప్రమత్తం చేయటంతో భారత వాతావారణ పరిశోధన కేంద్రం, తుఫాను హెచ్చరికల కేంద్రం సేవలు ఎనలేనివని వాటి సహాయంతో ఎన్నో విపత్తులను ఎదుర్కోగలిగామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. విశాఖపట్టణం తుఫాను హెచ్చరికల కేంద్రం ఏర్పడి 50 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ఏయూలోని వై.వి.ఎస్. మూర్తి ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన స్వర్ణోత్సవ వేడుకల్లో భాగస్వామ్యమైన ఆయన సభను ఉద్దేశించి మాట్లాడారు. ఐఎండీ మన దేశానికి ఏనలేని సేవలు అందిస్తోందని గుర్తు చేశారు. హరప్పా మొహంజధారో నాగరికతలో చేపట్టిన నిర్మాణాలు.. అప్పటి వాతావరణ పరిస్థితులు తగినట్టుగా ఉన్నాయని, వాటిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కోవటంలో అందరూ సంసిద్ధంగా ఉండాలని సూచించారు. సాంకేతిక సహాయాన్ని మరింత పెంపొందించుకోవటం ద్వారా భవిష్యత్తులో సంభవించే ప్రమాదాలను నివారించాలన్నారు.

మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో తక్కువ కాలంలో సంభవించే ప్రమాదాలను నివారించలేము గానీ.. భవిష్యత్తు కాలంలో జరగబోయే నష్టాలను నివారించగలమని పేర్కొన్నారు. జరగబోయే ప్రమాదాలను ముందుగానే ఊహించి ప్రజలను, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయటంలో తుఫాను హెచ్చరికల కేంద్రం కీలకపాత్ర పోషిస్తోందని కితాబిచ్చారు. అయితే మరింత సాంకేతికతను పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అభిప్రాయపడ్డారు. ఇటీవల బుడమేరు ఘటన మనందరికీ తెలిసిందే.. అక్కడ జరిగిన ఆక్రమణలు, ఇతర పరిణామాలు ఊహించని నష్టాన్ని కలిగించాయి. అలాగే విశాఖపట్టణం పరిధిలో కూడా సుమారు 14 వేల ఇళ్లు కొండవాలు ప్రాంతాల్లో ఉన్నాయని వాటి విషయంలో అప్రమత్తంగా ఉండాల్సి ఉందని అన్నారు. వాటి విషయంలో త తగిన చర్యలు చేపట్టడంలో లైన్ డిపార్ట్మెంట్లు కీలక పాత్ర పోషించాల్సి ఉందని కలెక్టర్ అన్నారు. పీపీపీ విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం పెంపుదల, ప్రజల భాగస్వామ్యం, యంత్రాంగాల అప్రమత్తత ప్రమాదాల నివారణలో చాలా అవసరమని పేర్కొన్నారు.

## మిల్లెట్ ఆర్టిస్ట్ ను అభినందించిన కేంద్రమంత్రి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర నుంచి అద్భుతమైన కళాకారులు రావడం శుభ పరిణామం అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం విశాఖ నగరానికి చెందిన మిల్లెట్ ఆర్టిస్ట్ మోక విజయ్ కుమార్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. గడచిన ఏడాదిన్నర కాలంగా మిల్లెట్స్ ఉపయోగించి విజయ్ కుమార్ తీర్చిదిద్దిన వందలాది కళాఖండాలు, దాని వెనుక ఉన్న కృషిని ప్రశంసించారు. ఇటువంటి అద్భుతమైన కళ కలిగిన వ్యక్తి ఉత్తరాంధ్ర ప్రాంత వాసి కావడం గర్వకారణం అన్నారు.

అరుదైన ఈ మిల్లెట్ ఆర్ట్ ను జాతీయస్థాయిలో తగిన గుర్తింపు తీసుకురావడానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని చెప్పారు. సహజ సిద్ధంగా ఎటువంటి రంగులు ఉపయోగించకుండా మిల్లెట్స్ ను మాత్రమే వినియోగిస్తూ కళాఖండాలను తీర్చిదిద్దడాన్ని ప్రశంసించారు. కళకు సామాజిక సందేశాన్ని జోడిస్తూ విజయకుమార్ చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల్లో చిరుధాన్యాల పట్ల మరింత అవగాహన పెంచే విధంగా మిల్లెట్స్ ను మాధ్యమంగా చేసుకుని విజయ్ కుమార్ తయారుచేసిన కళారూపాలను ప్రత్యేకంగా తిలకించారు.

## సమ్మిళిత ఆర్థిక విధానాలకు, అభివృద్ధి అంశాలకు ప్రధాన్యత ఇస్తూ విజన్ ప్రణాళిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమ్మిళిత ఆర్థిక విధానాలకు, అభివృద్ధి అంశాలకు ప్రధాన్యత ఇస్తూ విజన్ ప్రణాళికలు రూపొందించాలని మండల స్థాయి అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. స్వర్ణాంధ్ర - 2047లో భాగంగా జిల్లాలోని ప్రధాన అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. మంగళవారం సాయంత్రం అన్ని మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన వివిధ అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. విజన్ ప్రణాళికలు రూపొందించటంతో అనుసరించాల్సిన పద్ధతులపై, విధివిధానాలపై అవగాహన కల్పించారు. శాఖల వారీగా జాబితాలను చేసే క్రమంలో జిల్లా స్థాయి అధికారుల సహాయాన్ని తీసుకోవాలని చెప్పారు. క్షేత్ర స్థాయి అంశాలకు ప్రధాన్యత ఇస్తూ 2024-29 కాలానికి అనుగుణంగా ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. సమ్మిళిత అంశాలను ఆధారంగా జిల్లా స్థాయిలో సమీక్ష ఉంటుందని ఆ మేరకు అన్ని విభాగాల అధికారులు ప్రణాళికల తయారీలో శ్రద్ధ వహించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

వీసీలో సీపీవో శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి అప్పలస్వామి, మత్స్యశాఖ జేడీ విజయ, పశుసంవర్ధక శాఖ జేడీ రామకృష్ణ, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల క్షేత్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుమారునిపుట్టినరోజుసందర్భంగా గర్భిణీలవసతిగృహానికి ఫ్యాన్లు,బెడ్ షీట్లు,పండ్లువితరణ



**పార్వతీపురం/సాలూరు, (విశాఖ సమాచారమ్):** కుమారుని పుట్టినరోజు సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. జగన్మోహనరావు సాలూరు పట్టణ పరిధిలో ఉన్న గర్భిణీల వసతి గృహానికి ఫ్యాన్లు, బెడ్ షీట్లు మరియు గర్భిణీలకు పండ్లను మంగళవారం అందజేశారు. తన కుమారుడు యువాన్ 6 వ జన్మదిన సందర్భంగా గర్భిణీ ల సౌకర్యం,ఆరోగ్యం దృష్ట్యా వసతి గృహానికి ఫ్యాన్లు,బెడ్ షీట్లు తన వంతుగా ఇవ్వడం జరిగిందన్నారు. గర్భిణీలకు పండ్లు,చిన్నారులకు బిస్కట్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ ప్రతీ ఏటా తన కుమారుని పుట్టినరోజు సందర్భంగా మరియు పలు సందర్భాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. సేవా భావంతో చేసే కార్యక్రమాలు ఎంతో సంతృప్తినిస్తాయి అని అన్నారు. మనం అందించే ఏ చిన్న సాయమైనా ప్రయోజనం ఉంటుందని, అవకాశం ఉన్న వరకు ప్రతీ ఒక్కరూ సేవా భావం అలవర్చుకోవాలని కోరారు. అనంతరం వసతి గృహ సిబ్బంది, గర్భిణీ మహిళలు సంతృప్తిని వ్యక్తం చేస్తూ అతని కుమారునికి ఆశీస్సులు తెలియజేసారు. అక్కడ ఉన్న 17 మంది గర్భిణీల ఆరోగ్య స్థితిని పరిశీలించి,అందుతున్న వైద్య సేవలపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైటీసీ మేనేజర్ సాగర్,నీడ్ స్వచ్ఛంద ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. వేణుగోపాలరావు, సూపర్వైజర్ జయగౌడ్,ఆఫీసు సిబ్బంది వినోద్,వసతిగృహ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

